నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ

బుధవారం | ఫిబ్రవరి 19, 2025 | www.navatelangana.com

రైతు సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక





నవతెలంగాణ-చిట్యాల

మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన తెలంగాణ రైతు సంఘం మండల మహాసభలో సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా బొబ్బిలి సుధాకర్ రెడ్డి,అరూరి శ్రీనులను ఎన్నుకున్నట్టు ఆ సంఘం జిల్లా కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంఘం ఉపాధ్యక్షులు గా లడే రాములు, సుర్కంటి మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా మెట్టు నర్సింహా, ఉయ్యాల సత్తయ్య, కోశాధికారిగా రూపని ఇద్దయ్య, లతో పాటు మరో పది మందిని కార్యవర్గ సభ్యులు గా ఎన్నుకున్నట్టు తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వీరేశం



నవతెలంగాణ- నకిరేకల్

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ముఖ్యమంత్రికి వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు.

మంచినీటి ఎద్దడి లేకుండా ముందుస్తు చర్యలు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ట్యాంక్ నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ - నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, విద్యుత్ , పారిశుద్ధ్యం, తాగునీటి ట్యాంకుల నిర్మాణ పనులు, ఇతర అభివృద్ధి పనులు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.వేసవికాలం ప్రారంభమైనందున ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని వార్డ్ అధికారులను ఆదేశించారు. అవసరమైతే వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని చెప్పారు. గత ఏడాది మంచినీటి డిమాండ్ ఆధారంగా ఈ సంవత్సరం సైతం తాగునీటిని సరఫరా చేయాలని సూచించారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, మంచినీటి ట్యాంకులన్నింటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయాలని తెలిపారు. నల్గొండ మున్సిపల్ శివారు కాలనీలలో సైతం తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని , ఎక్కడైనా విద్యుత్ సరఫరా అంతరాయం వల్ల తాగునీటికి ఇబ్బంది ఏర్పడితే వెంటనే వాటిని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవిలో విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా కు ఎక్కడైన విద్యుత్ సమస్య ఉంటే తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వార్డ్ ఆఫీసర్లు లేదా సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు వెంటనే మున్సిపల్ కమిషనర్ కు సమాచారం అందించాలని అన్నారు. వీధి దీపాల ద్వారా విద్యుత్ ఆదా చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన సమయంలో మాత్రమే వీధి దీపాలు వినియోగించాలని, సాధ్యమైనంతవరకు తక్కువ విద్యుత్తును వినియోగించాలని చెప్పారు. వనమహోత్సవం కింద నాటిన మొక్కలు వేసవిలో ఎండల కారణంగా చనిపోయేందుకు ఆస్కారం ఉందని, అలా కాకుండా ఎప్పటికప్పుడు ట్యాంకర్ల ద్వారా చెట్లకు నీరు పోయాలని అన్నారు. ఈ సమావేశంలో శానిటేషన్ ,తడి చెత్త ,పొడి చెత్త,చెత్త సేకరణ, వర్మి కంపోస్ట్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్,ఈ ఈ రాములు, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ,విద్యుత్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు

ట్యాంక్ నిర్మాణ పనులు పరిశీలన

పట్టణంలోని కోమటి రెడ్డి ప్రతీక రెడ్డి జూనియర్ కళాశాల వెనక వైపున ఉన్న అక్క చెలిమ గుట్ట వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు పనులను కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. మర్రిగూడ బై పాస్ లో ఎం ఎస్ ఆర్ గార్డెన్ శనేశ్వర గుట్ట వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు పనులను,మునుగోడు రోడ్డులో స్వర్గపురి హిందూపూర్ వైకుంఠ దామాన్ని పరిశీలించారు.



అమెరికాలో భారత పౌరులకు సంకెళ్లు వేస్తున్నా..

మోడీ తమాషా చూడటం దుర్మార్గం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-హాలియా

అమెరికాలో బతకడానికి ఏజెంట్లు , దళారుల ద్వారా వెళ్లి మోసపోయిన భారతీయులను యుద్ధ ఖైదీల మాదిరిగా కాళ్లకు, చేతులకు సంకెళ్లు వేసి తీసుకొచ్చి ఇక్కడ వదిలేస్తుంటే ప్రధాని మోడీ తమాషాగా ట్రంప్ తో స్నేహం చేయటం సిగ్గుచేటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విమర్శించారు.మంగళవారం పట్టణకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉక్రెయిన్ లో యుద్ధం ఆపి భారతీయులకు తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రధాని మోడీ అమెరికాలో ఉంటున్న భారత పౌరులను గౌరవంగా తీసుకురావడానికి నరేంద్ర మోడీ ఆ దేశ అధ్యక్షులు ట్రంప్‌తో మాట్లాడేందుకు ఎందుకు చొరవ చేయలేదదన్నారు. అమెరికాలో బతకడానికి వెళ్లిన వారిపై బీజేపీవాళ్ళ క్రిమినల్స్ అని ముద్ర వేయడమేమిటని వారు ప్రశ్నించారు. అమెరికా వెళ్లిన వారిలో ఎక్కువ అప్పులు చేసి వెళ్లిన వారు ఉన్నారని వారు తెలియజేస్తూ అక్రమ వలసదారులను తరలించే ప్రక్రియలో భారతీయుల కాళ్లకు, చేతులకు బేడీలు వేసి అవమానీయంగా ప్రవర్తిస్తున్న తీరు సరికాదన్నారు. ఇటీవల మోడీ తన అమెరికా పర్యటనలో ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో ఈ విషయం గురించి లేవనెత్తి ఉండాల్సిందన్నారు. మోడీ పర్యటనలు ఉండగానే మరో రెండు విమానాలు వచ్చాయని ఇదే పరిస్థితిని ఎదుర్కొన్నారన్నారు. అమెరికా దేశ అభివృద్ధికి దోహపడుతున్న భారత ప్రజల పట్ల అవమానకరంగా తిరిగి పంపుతుంటే బీజేపీ నాయకులు మంత్రులు, ఎంపీలు ట్రంపు చర్యలను సమర్థించడం దుర్మార్గమన్నారు. దేశంలో చదువుకున్న చదువులకు వసతులు లేక ఉపాధి వెతుక్కుంటూ అమెరికా వెళ్లారన్నారు. కార్యక్రమంలో ఆ సానీకట మండల కార్యదర్శి అవుత సైదులు, రేబిల్లి వెంకటేశ్వర్లు, వెంకన్న, ఆవుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురికి జీవిత ఖైదు

- వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య
- సహకరించిన స్నేహితులకు జీవిత ఖైదు, జరిమానా
- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య,ప్రియుడు , సహకరించిన ప్రియుడి స్నేహితుల కేసులో ఐదుగురికి జీవిత ఖైదు విధిస్తూ నల్లగొండ.అడిషనల్ జూనియర్ -III ఫ్యామిలీ కోర్టు జడ్జి, డి. దుర్గాప్రసాద్ మంగళవారం తీర్పువెల్లడించినట్టు ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. 01.07.2019న అర్ధరాత్రి పథకం ప్రకారం వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని భర్తను ప్రియుడితో కలిసి హత్య చేసిన కేసులో నిందితులకు అడిషనల్ జూనియర్-III ఫ్యామిలీ కోర్టు జడ్జి, డి. దుర్గాప్రసాద్ యు/సెక్షన్.302, 201, 120(బి) ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ ప్రకారం జీవిత ఖైదు , రూ.5000 ప్రతి సెక్షన్ కి మొత్తం 75000 జరిమానా చెల్లించడంలో విఫలమైతే ఆరు నెలల పాటు కఠిన జైలు శిక్ష విధించారు. వివరాలలోకి వెళితే, నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంధ వారిగూడెం రోడ్డు సమీపం లో సోమ కేశవులు భార్య స్వాతితో కలిసి జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో స్వాతి, దుబ్బ ప్రదీప్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. దానికి భర్త కేశవులు అడ్డు వస్తున్నాడని ప్రియుడు దుబ్బ ప్రదీప్ , అతని స్నేహితులైన కొడిదేటి శివకుమార్, కుంభం ప్రసాద్, చింతపల్లి నగేష్ లతో కలిసి ఎలాగైనా భర్తను హతమార్చాలని ప్లాన్ చేశారు. జులై1 2019లో భర్త సోమ కేశవులను సుత్తితో చాతి పైన కొట్టి చంపారు. మృతుని తండ్రి సోమ నాగులు ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితులపై నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో U/Sec.302, 201, 120(B) ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం సరి అయిన ఆధారాలు కోర్టుకి సమర్పించారు. మంగళవారం విచారణ అనంతరం నిందితులకు జీవిత ఖైదు, జరిమానా విధించి మహిళను , నిందితులను జిల్లా జైల్ నల్గొండకు తరలించారు. ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి కోర్టుకి అందజేసి నిందితుని శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ నిగిడాల సురేష్, నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్, ప్రస్తుత నల్గొండ డీఎస్పీ కె శివరాం రెడ్డి, ప్రస్తుత నల్గొండ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి , ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి జవహర్ లాల్, సిడి ఓ ఎస్ వి శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్, బి వెంకటేశ్వర్లు పోలీస్ కానిస్టేబుల్ , లైసెనింగ్ ఆఫీసర్స్ హెడ్ కానిస్టేబుల్ పి.నరేందర్, పిసి ఎన్.మల్లికార్జున్‌లను ఎస్పీ అభినందించారు.



పెద్ద మనుషుల తీర్పు ప్రకారం పట్టా చేయాలని నిరసన

నవతెలంగాణ- నకిరేకల్

మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన ముచ్చపోతుల వెంకన్న పెద్దమనుషుల తీర్పు ప్రకారం తమ భూమిని తమకు పట్టా చేయకుండా మమ్ములను వేధింపులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆ గ్రామానికి చెందిన నోముల సైదులు, నోముల రామలింగయ్య కుటుంబ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం వారసత్వ పట్టా భూమిలో వారు విలేకరులతో మాట్లాడారు. రెవిన్యూ అధికారులు, పోలీసు అధికారులు స్పందించి సమస్యపై సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరారు. దోషులుగా తేలిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ల్యాప్‌టాప్ అప్పగింత

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



హైదరాబాద్ కు చెందిన ఆడాలి ఆనంద్ అనే అతను మంగళవారం ఉదయం 4:30 కి హైదరాబాద్ నుంచి బయలుదేరి విజయవాడ వెళ న్నాడు. నార్కట్‌పల్లి సమీపంలో ఒకతను తన బ్యాగ్ అనుకొని ఆనంద్ కుమార్ బ్యాగు తీసుకొని వెళ్లాడు. అతను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. సీసీ ఫుటేజ్ చెక్ చేయించి దాని ఆధారంగా పోయిన ల్యాప్‌టాప్, వస్తువులు సేకరించి బాధితునికి మంగళవారం అతని స్థానిక ఎస్సై డి .క్రాంతి కుమార్ అందజేశారు.

సంక్షోభంలో పెట్టుబడిదారి వ్యవస్థ

- అంతిమంగా సోషలిస్టు ఆర్థిక వ్యవస్థే ప్రత్యామ్నాయం
- ఎంసీపీఐయూ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల ఆశోక్‌ఓంకార్

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్



ప్రపంచంలో పెట్టుబడిదారి వ్యవస్థ పూర్తిగా సంక్షోభంలో చిక్కుకుందని ఎంసీపీఐయూ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల ఆశోక్‌ఓంకార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఓ హోటల్‌లో రాష్ట్ర కమిటీ సభ్యురాలు వస్కుల సైదమ్మ అధక్షతన నిర్వహించిన పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారి వ్యవస్థకు పెద్దన్నగా ఉన్న అమెరికా డాలర్‌కు ప్రత్యామ్నాయంగా త్వర కరెన్సీ ఏర్పాటుకు బ్రిక్స్ దేశాలను పూనుకోవడం, గాజాపై సాగిస్తున్న హత్యాకాండ, యుద్ధం ఆపాలని అమెరికా అధ్యక్షుడు నిర్ణయించడం, దానికి రష్యా అధ్యక్షుడితో చర్చలకు పూనుకోవడం దినదినం పతనం అవుతున్న సామ్రాజ్యవాద పెట్టుబడిదారి వ్యవస్థ పనితీరు గమనించాలని దీనికి ప్రత్యామ్నాయంగా వామపక్ష సోషలిస్టు ఆర్థిక ప్రత్యామ్నాయంతో కూడిన ప్రజాస్వామిక ప్రభుత్వాలు ప్రపంచంలో ఏర్పడుతుందన్నారు. ఇటీవల శ్రీలంకలో వచ్చిన వామపక్ష ప్రభుత్వమే నిదర్శనమన్నారు. ప్రధానమంత్రి మోడి నాయకత్వంలోని బీజేపీ సంకీర్ణ పాలన ప్రజాస్వామిక విలువలకు తిలోదకాలు ఇచ్చి నియంతృత్వంతో పాలన చేస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఒత్తిడితో దేశంలో రాజకీయ కక్షలు, ప్రశ్నించే గొంతుకలపై భౌతికంగా దాడులకు పాల్పడుతున్నారన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా పేదలకు వ్యతిరేకంగా ఉందన్నారు. రైతు, కార్మిక, యువజన, విద్యార్థి, మహిళా, సకల వర్గాలకు వ్యతిరేకంగా బడ్జెట్ ఉందన్నారు. రానున్న కాలంలో దేశంలో, రాష్ట్రాల్లో కమ్యూనిస్టు వామపక్ష శక్తులు లౌకిక శక్తులకు ఐక్యం చేయుటకు, ప్రత్యామ్నాయం నిర్మాణం చేయడానికి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. వామపక్ష, కమ్యూనిస్టు, సోషలిస్టు ఆర్థిక విధానం కలిగి, దేశంలో ఉన్న సామాజిక సాంస్కృతిక, ఆర్థిక పరిస్థితిని అధ్యయనం చేసి ప్రత్యామ్నాయంగా సాగుదామన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, వస్కుల మట్టయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశీ, వనం నజీర్, పెద్దారపు కన, ఎస్.రెడ్డి, హంసారెడ్డి, నర్రా ప్రతాప్, బాపురావు, కనకం సంధ్య, మాలోతు జబ్బార్‌నాయక్, తాంద్ర కళావతి, సావిత్రి, కంచె వెంకన్న, మేక మోహన్‌రావు, పోతుగంటి కాశీ, రాయబండి పాండురంగాచారి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం



నవతెలంగాణ -నకిరేకల్

సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి పెద్దగట్టు జాతరకు వెళ్తున్న తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మంగళవారం నకిరేకల్ పట్టణ బైపాస్ రోడ్డు పద్మా నగర్ లో నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జాగృతి జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవేందర్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తలకు అభివాదం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్, సంధినేని వెంకటేశ్వరరావు, చెరుకు లక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, నాయకులు గొర్ల వీరయ్య, గాదె శివ , పెండెం సంతోష్, జిల్లా సంపత్, చింతమల వెంకటేష్, సందీప్, మహేష్, సంతోష్ శ్రీరామోజి, ప్రాకృత పాల్గొన్నారు.

చిట్యాల : సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి వద్ద జరుగుతున్న పెద్దగట్టు జాతరకు మంగళవారం వెళుతున్న సందర్భంగా చిట్యాల వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ,కార్పొరేషన్ మాజీ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ లకు బీఆర్ఎస్ నాయకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, ఆగు అశోక్, కోనేటి ఎల్లయ్య, సాయి రెడ్డి ప్రతాపరెడ్డి ,జిట్టబొందయ్య, పోకల రాములు, బలుగూరి సైదులు, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



భూ సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-మర్రిగూడ

పెండింగ్ భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో ఆర్ ఐ పాండురంగారెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి లాగిన్ కోసం రైతులు ఎదురుచూస్తున్నారని, కొత్త చట్టంలోనైనా నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేకూరాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు నీలకంఠం రాములు, రియావుద్దీన్, పాండు, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికునికి చేయూత

నవతెలంగాణ- చండూరు



గట్టుప్పల మండల కేంద్రంలో చేనేత కార్మికుడు బొల్ల రామచంద్రం రెండు కిడ్నీలు చెడిపోయి అనారోగ్యం పాలై కుటుంబ పోషణ భారంగా మారింది. డయాలిసిస్ చేయించుకుంటున్న అతని ఆరోగ్యస్థితిని వాకబు చేసి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆయన భార్య సువర్ణ కు మంగళవారం మాజీ జడ్పిటిసి కర్నాటి వెంకటేశం రూ .10000 , మాజీ ఎంపిపి అవ్వారి గీతా శ్రీనివాస్ రూ. 5000, మాజీ ఎంపిటిసి చెరుపల్లి భాస్కర్ రూ.5000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బండారు చంద్రయ్య , కర్నాటి అశోక్, చిలుకూరి అంజయ్య పున్న కిషోర్, కర్నాటి అబ్బయ్య, పున్న ఆనంద్, అయోధ్య, సూరెపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రెండు నెలలైనా పూడ్చని గుంత

- తాగునీటికి ఇబ్బందులు

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో గల యానాల ప్రతాపరెడ్డి ఇంటి సమీపంలో రెండు నెలల క్రితం సాగర్ వాటర్ పైపుపగలడంతో రిపేరు నిమిత్తం గుంత తీశారు. అప్పటినుంచి పగిలిన పైపును నిర్లక్ష్యంతో అలానే వదిలివేయడంతో తీసిన గుంత ఆ దారి గుండా వెళ్లే వాహనదారులకు కాలినడకన వెళ్లే వారికి ప్రమాదకరంగా మారింది. పగిలిన పైపును సరి చేయకపోవడంతో తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఈ విషయాన్ని గ్రామపంచాయతీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు యాపాల శంకర్ రెడ్డి



ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పగిలిన పైపును సరిచేసి గుంటను పూడ్చి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు

పాఠశాలకు పూర్వపు విద్యార్థుల సహాయం

నవతెలంగాణ -పెద్దవూర



మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ ఎస్ ఉన్నత పాఠశాల 1992-93 పదవ తరగతి పూర్వపు విద్యార్థులు అలుగుబెల్లి ఉపేంద్రర్ రెడ్డి, ఎలక్ట్రానిక్ బెల్‌ను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తరి రాముకు అప్పటి పూర్వపు విద్యార్థులు కిషన్,భీమ్లానాయక్. పాపిరెడ్డి, ఆంజనేయులు శ్రీనివాసరెడ్డి అందజేశారు. గతంలో కూడా ఇదే బ్యాచి 25 వేలతో అహుజా మైక్ సెట్‌ను పాఠశాలకు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తూ పూర్వపు విద్యార్థులను అభినందించారు.

దళిత బంధు నిధులు విడుదల చేయకుంటే ..

మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయం ముట్టడిస్తాం

- దళిత బంధు సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కొగిలా మహేష్

నవతెలంగాణ -క్లాక్‌టవర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం రెండవ విడత అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇచ్చి నిధులు కేటాయించిందని ఎన్నికల నోటిఫికేషన్ వల్ల ఆగిపోయిన నల్లగొండ నియోజకవర్గంలోని 1050 మంది దళిత లబ్ధిదారులకు వెంటనే నిధులు విడుదల చేయాలని దళిత బంధు సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కోకిల మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారంనల్లగొండ అంబేద్కర్ భవనంలో దళిత బంధు సాధన కమిటీ ఉమ్మడి జిల్లా బాధితుల సమావేశం బడుపుల శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ దళిత బంధు నిధులు విడుదలై నేటికీ దళిత లబ్ధిదారులకు అందించకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో హుజూరాబాద్ మధిర నియోజకవర్గాలలో రెండవ విడత దళిత బంధు అమలు చేసి నల్లగొండ జిల్లాలో అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినా దళితుల రాతలు మారలేదని దళితుల పేర మంజూరైన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులతో పెద్ద ఎత్తున పోరాడుతామన్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో మంత్రులకు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు. అయినప్పటికీ స్పందించకపోవడం అన్యాయమని అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్లలో ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకారంగా అంబేద్కర్ అభయ హస్తం పేరా 12 లక్షల రూపాయల పథకం ఏమైందని ప్రశ్నించారు. దళితుల కోసం ప్రకటించిన పథకాల అమలు చేయుటకు చిత్తశుద్ధి లేకపోవడం అన్యాయమని అన్నారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక జరిగి ప్రొసీడింగ్స్ ఇచ్చి బ్యాంకులో అకౌంట్ లు ఓపెన్ చేసి కలెక్టర్ అకౌంట్లో నిధులు జమ చేసిన వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నల్లగొండ నియోజక వర్గం శాలిగౌరారం సూర్యాపేట తుంగతుర్తి నకిరేకల్లు నియోజకవర్గాలలో మంజూరైన నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన కమిటీ నాయకులు అంబేద్కర్ భవన కన్వీనర్ బొర్ర సుధాకర్ దళిత బంధు సాధన కమిటీ నాయకులు కందుల లక్ష్మయ్య, అవుట రవీందర్ నాయకులు ఖతర్నాక్, ఆదిమల్ల లింగయ్య, అవుట రవీందర్, పేర్ల అశోక్, పెరిక యాదయ్య, ఈర్ల ప్రసాద్, కందుల రమేష్, కొప్పోలు విమలమ్మ, దర్శనం రాంబాబు, ఆరె కంటి నరసింహ, పేరపాక నరసింహ పాల్గొన్నారు.

2

నవతెలంగాణ

సూర్యాపేట

బుధవారం | ఫిబ్రవరి 19, 2025 | www.navatelangana.com

మిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో రోబో వర్క్ షాప్



నవతెలంగాణ-చిలుకూరు

రోబోటిక్స్ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం చాలా అవసరమని రోబోటిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని మీట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న రోబోటిక్స్ వర్క్ షాప్‌లో ముగింపు సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ నూతన పరిణామాలను ఆవిష్కరణలగురించి వివరించారు. రోబో వర్క్ షాప్ విద్యార్థుల సాంకేతిక రంగాలను పెంపొందించడంలో కీలకపాత్ర వహిస్తుందన్నారు రోబోటిక్స్ లో కృషి విజయం మంచి ప్రగతి సాధిస్తాయన్నారు ఈ కార్యక్రమంలో మిట్స్ కళాశాల కరస్పాండెంట్ మధిర ప్రీతి రెడ్డి మిట్స్ వైస్ కళాశాల చైర్మన్ మధిర గౌతంరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ కేశవరెడ్డి వైస్ ప్రిన్సిపాల్ ఎస్ నర్సిరెడ్డి ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి శ్రీమతి ప్రియాంక లైబ్రరీ ఇన్చార్జి రామారావు కళాశాలవివిధ అధిపతులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో.. మాజీ ఎమ్మెల్యే గాదరి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-అర్వపల్లి



శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంప్రదాయ స్వాగతం పలికి ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ముందుగా మాజీ జెడ్పీటిసి దావుల విరప్రసాద్ యాదవ్ గారు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ గారికి ఘన స్వాగతం పలికారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండ గాని సోమేశ్ గౌడ్, మాజీ ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్, బొడ్డు రామలింగ పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పెద్దగట్టులో.. జనసంద్రం

- వైభవంగా స్వామి కల్యాణం, చంద్రపట్నం
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు
- కిటకిటలాడిన దుకాణాలు
- ప్రత్యేక ఆకర్షణగా ఎగ్జిబిషన్
- లింగన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-చివ్వెంల

దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరలో మూడో రోజు మంగళవారం జాతరకు భక్తులు పోటెత్తారు. మూడో రోజులో భాగంగా దేవాలయంలోని మండపం ముందు ముగ్గులు పసుపు కుంకుమలతో చంద్రపట్నం గీసి గంగాదేవి, కాటంరాజు, ఎర్రయ్య, ఎలమంచమ్మ, సౌనమ్మ మొదలగు 12 దేవతల దేవతామూర్తుల విగ్రహాలను అందరూ అక్కడ పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం గొర్రెను బలి ఇచ్చి రుద్రాలను అక్కడ నుంచి తొలగించారు. గత రెండు రోజులగా వివిధ రాష్ట్రాల నుంచి జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు లింగమంతుల స్వామిని దర్శించుకోగా మంగళవారం సూర్యాపేట నల్గొండ జిల్లాల పరిధిలోని భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. దీంతో గుట్ట పైన కింద ఎక్కడ చూసినా భక్తుల రద్దీ కనిపించింది. మంగళవారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు జాతరలోని దుకాణాలు కిటకిటలాడాయి.

ఎగ్జిబిషన్ దగ్గర భక్తుల కోలాహలం

లింగమంతుల జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ దగ్గర చిన్నారులు, యువకులు, మహిళలు సందడి చేశారు. సర్కస్, జాయింట్ వీల్స్, బ్రేక్ డాన్స్, ఊయల, కొలంబో, చిన్నారులకు సంబంధించిన ఆట వస్తువుల దగ్గర సుందరి కొనసాగింది. గతంలో కంటే ఈసారి వినోద కార్యక్రమాలకు ఎక్కువగా పరికరాలు పెట్టడంతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అందరూ ఎంజాయ్ చేశారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ..

మూడు రోజులగా లక్షలాదిమంది పెద్దగట్టుకు హాజరై వంటలు, ఇతర కార్యక్రమాలకు ఉపయోగించిన చెత్తాచెదారం శుభ్రం చేయడానికి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నారు. అంటు వ్యాధులు ప్రజలే అవకాశం ఉన్నందున దీక్షిత్ పౌడర్ని అంతటా చల్లారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్వామి దర్శనం సాఫీగా సాగేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నారు.

ఇంటికి పయనమైన ట్రాక్టర్లు, ఆటోలు..

సోమవారం ఉదయం వెంగమంతుల స్వామికి ముక్కు చెల్లించుకుని అక్కడ వంటలు చేసుకుని కుటుంబ సభ్యులతో సరదాగా గడిపిన భక్తులు మంగళవారం ఇంటిబాట పట్టారు. వందలాది ట్రాక్టర్లు ఆటోలు ఇంటికి పైన మై వెళ్తుంటే లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మంగళవారం సాయంత్రం గుట్టపై నిద్ర చేసేందుకు తరలివచ్చారు.

బోనమెత్తిన ఎమ్మెల్సీ కవిత..

పెద్దగట్టు లింగమంతుల స్వామిని దర్శించుకునేందుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూర్యాపేట నుండి పెద్దగట్టుకు ర్యాలీగా వచ్చి బోనం సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. స్వామి దర్శనం అనంతరం బేరీలు కొట్టి ఎమ్మెల్సీ కవిత సందడి చేశారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్ కంచర్ల భూపాల్ రెడ్డి బొల్లం మల్లయ్య యాదవ్ మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మేడే రాజీవ్ సాగర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ స్థానిక నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.









జాతీయస్థాయి సీనియల్ కబడ్డీ పోటీలకు ఎంపికైన అనిల్

నవతెలంగాణ-నేరేడుచర్ల



సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన సంకబుడ్డి అనిల్ యాదవ్ జాతీయస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల ఆదిలాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో సూర్యాపేట జిల్లా ప్రథమ స్థానం సాధించడంలో అనిల్ యాదవ్ ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచాడు. రాష్ట్రస్థాయి పోటీల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 25 మంది కబడ్డీ క్రీడాకారులను ఎంపిక చేసి వారికి ప్రాక్టీస్ మ్యాచ్ లు నిర్వహించగా అనిల్ కుమార్ తన ఆల్ రౌండర్ ప్రదర్శనతో తెలంగాణ పురుషుల సీనియర్ కబడ్డీ జట్టుకు ఎంపిక అయ్యాడు. ఈనెల 20 నుండి 23 వరకు ఒడిస్సా రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేశారు. అనిల్ యాదవ్ నిరుపేద కుటుంబానికి చెందిన సంకబుడ్డి గోపి పద్మల కుమారుడు. గోపి ట్రాక్టర్ మెకానిక్ గా పనిచేస్తున్నాడు.నిత్యం తల్లిదండ్రులు మెతుకుకై చేసిన పోరు అతడిని జాతీయ స్థాయిలో రాణించడానికి అవకాశం ఏర్పడింది. కబడ్డీ కూత అంటే కల్లూరు అనే గుర్తింపు ను సంకబుడ్డి అనిల్ యాదవ్ జాతీయ స్థాయిలో నిలిపాడు. కబడ్డీ ఆటలో నిత్యం తండ్లాడుతూ కల్లూరు కు జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చాడు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తోటి క్రీడాకారులు అనిల్ యాదవ్ ఎంపిక పట్ల హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

పురపాలక సంఘం పనులు భేష్

- కలెక్టర్ దిశానిర్దేశ్యంతో పనులు మరింత వేగవంతం

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పెద్దగట్టు జాతర ఫిబ్రవరి 16 నుండి ప్రారంభమై 20 వరకు సాగే జాతరలో వచ్చే భక్తులు, ప్రజలకు పురపాలిక ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ పనులు ఎప్పటికప్పుడు భేష్ అనిపిస్తున్నాయి. భక్తులు మొక్కులు తీర్చానున్నడంతో జెట్టింగ్ మిషన్ ద్వారా రక్తపు మరకలు కనిపించకుండా శుభ్రం చేయడం జరిగింది. అదేవిధంగా పలు ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో ప్రజలు అధికంగా త్రాగునీటిని వినియోగించుకొని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిదంగా జాతరకు వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పారిశుధ్య కార్మికులను నిర్దేశించిన ప్రాంతాలలో ఉంచి ఎప్పడికప్పుడు పాటిశుధ్య పనులు చేపడుతున్నారు. జిల్లా కలెక్టర్ దిశనిర్దేశ్యంతో దురాజ్ పల్లి జంక్షన్ నుండి గుడి చుట్టూ 8 జోన్లు ఏర్పాటు చేయడంతో పనులు మరింత వేగవంతంగా సాగుతున్నాయి. జాతరలో జోన్లల వారీగా కేటాయించి పారిశుధ్య పనులు చేయుటకు మూడు షిఫ్టుల వారీగాసిబ్బందికి డ్యూటీలు కేటాయించారు. షిఫ్ట్ ఒక్కంటికి 130 మంది పారిశుధ్య కార్మికులను, 48 బాక్స్ మొబైల్ టాయిలెట్స్ క్లినింగ్ కు షిఫ్ట్ కు 16 మంది స్కా వెంజర్లు, 7 పర్మినెంట్ టాయిలెట్లు క్లినింగ్ కు 14 మంది స్కావెంజర్లు నియమించారు. వీరితో పనులు చేయించుటకు గాను 12 మంది జవాన్లు, 24 మంది సూపర్ వైజర్లు.24 మంది జోనల్ ఆఫీసర్లు ముగ్గురు శానిటరీ ఇన్స్పెక్టర్లు, మరుగుదొడ్ల క్లినింగ్ పనులు పర్యవేక్షణ చేయుటకు ముగ్గురు ని నియమించారు. జాతరలో చెత్త డంపింగ్ చేయుటకు గాను షిఫ్టుకు 4 ట్రాక్టర్లను ఏర్పాటు చేసి భక్తులు, ప్రజల మన్ననలు పొందుతున్నారు.

వేగవంతంగా మోడల్ కాలనీ ఇండ్ల నిర్మాణ పనులు



- మార్చి నెలలో పంపకానికి సన్నాహకాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణ పరిధిలోని సీతారామచంద్రస్వామి గట్టువద్ద 2012లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గృహనిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి పట్టణంలో ఇండ్లు లేని పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో దేవాలయ భూములను కొనుగోలు చేసి ఇళ్ల నిర్మాణం మొదలు 70 శాతం పూర్తి చేశారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిర్మాణ పనులు పూర్తిగా ఆగిపోయాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోడల్ కాలనీ పనులు పూర్తి చేస్తామని మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మరియు ఇతర బీఆర్ఎస్ మంత్రులు ప్రకటించినప్పటికీ ఆచరణకు మాత్రం నోచుకోలేదు. తిరిగి 2023 డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం హుజూర్నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో పనిగిరి మోడల్ కాలనీ ఇండ్ల నిర్మాణాలపై దృష్టి సారించారు. ఎన్నికల సమయంలో ఇల్లు లేని పేదలకు ఇస్తామన్న హామీని 100 శాతం నెరవేర్చాలని ఉద్దేశంతో అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసంపూర్తిగా ఉన్న పనిలో నిర్మాణాలను పరిశీలించిన అనంతరం రూ.74.80 కోట్ల నిధులతో నిర్మాణంలో ఉన్న 2,060 ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి అర్హులైన పేదలకు ఇవ్వాలని నిర్ణయించారు. మంత్రుల ఆదేశాలతో సంబంధిత గృహ నిర్మాణ శాఖ అధికారులు జాప్యం చేయకుండా టెండర్లను పిలిచి వేగవంతంగా పనులను చేపడుతున్నారు ఇప్పటికే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇండ్ల నిర్మాణ పనులపై ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ నాణ్యత ప్రమాణాలతో ఇంటి నిర్మాణాలు త్వరితగతిగా పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గంలో పర్యటన చేస్తున్న పలు సందర్భాల్లో మోడల్ కాలనీ వద్దకు వెళ్లి గృహ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు తగిన సలహాలు సూచనలు ఇస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని తెలియజేసేవారు. జనవరి నెలలోనే పూర్తి చేసి పేదలకు పంచాలని నిర్ణయించిన పనులు పూర్తి కాకపోవడంతో మరికొంత కాలం వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చింది ఫిబ్రవరి నాటికి ఇండ్లను పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ ఎండి వీపీ గౌతమ్ హౌసింగ్ శాఖ అధికారులకు సంబంధిత కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ హౌసింగ్ శాఖ అధికారులతో కలిసి ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. పనిగిరి గట్టు వద్ద మొత్తం 133 బ్లాక్ లలో 2160 2 నిర్మిస్తున్నామని ఇప్పటికీ 68 బ్లాక్ లకు పైగా పిల్లనిర్మానాలు పూర్తిగా వచ్చాయని ఆయన తెలిపారు. మోడల్ కాలనీ వద్ద సిసి రోడ్లు విద్యుత్తు త్రాగునీటి సరఫరా వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. పనుల ప్రగతి గురించి ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. ఈ నిర్మాణ పనులు పూర్తయినట్లయితే 2060 మంది పేదలకు సొంతింటి కల నెరవేరుతుంది. పేదలకు గృహ వసతి కలుగుతుంది హుజూర్ నగర్ పట్టణ పేద ప్రజల చిరకాల వాంఛ నెరవేరనున్నది.

సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



ఈనెల 19న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో జరిగే గిరిజన ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని విజయవంతం చేయాలని సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి తిరుమలగిరి మండల కమిటీ గౌరవాధ్యక్షులు ధరావత్ జుమ్మి లాల్ నాయక్ , అధ్యక్షులు బానోతు రాములు నాయక్ కోరారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయమని బ్రిటీష్ పాలకుల మత ప్రచారం వల్ల ఇబ్బందులకు గురైన బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతలను తెలియజేయడానికి అవతరించిన సేవాలాల్ మహారాజ్ బోధనలు అందరికీ అనుసరణీయమని వారు తెలిపారు. గిరిజన ఆరాధ్య దైవం ఆ మహనీయుడి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ 286 వ జయంతి ఉత్సవాలు సంధర్భంగా గిరిజన బిడ్డలకు , బంధు మిత్రులకు అందరికి శుభాకాంక్షల తెలుపుతూ 19 న ఉదయం 9 గంటలకు ఉత్సవ వేదిక సిరి ఫంక్షన్ హాల్ తుంగతుర్తి లో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవా కార్యక్రమం ఉన్నది కావున బంజారా గిరిజన బిడ్డలు నాయకులు గిరిజన ప్రభుత్వ ఉద్యోగస్తులు మేధావులు అందరూ సకాలంలో పాల్గొని జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు ఈ విలేకరుల సమావేశంలో, కార్యదర్శి బానోతు కిస్టూ నాయక్, ఉపాధ్యక్షులు గుగులోతు హీరు నాయక్, మోహన్ నాయక్, రవి నాయక్, సలహాదారులు గుగులోతు భాస్కర్ నాయక్, రామోజీ, ఎస్టి సెల్ అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్, లక్ష్మణ్, భాగ్య నాయక్, జైపాల్ నాయక్, సుధాకర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ హుజూర్ నగర్

ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను ఐఎన్టియుసీ నియోజకవర్గం అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ సీనియర్ నాయకులు చిట్యాల అమర్నాథరెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ సోనియా గాంధీ రాహుల్ గాంధీ గారి మూడు తరాల నాయకత్వంలో కార్మికుల సమస్యల కోసం రాజీలేని పోరాటం చేసిన చరిత్ర సంజీవరెడ్డిది అన్నారు. కార్మికులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. మంత్రి ఉత్తమ్ కుమర్ రెడ్డి ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్న ఆధ్వర్యంలో ఐఎన్టియుసి బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు గుంటుక కరుణాకర్ రెడ్డి, కందుల వెంకన్న, మద్దం నాగేందర్ మేకపోతుల వీరబాబు, పాలకూరి లాలూ గౌడ్, లలిత, గడ్డం నాగరాజు, నాగమణి, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

'సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్ధరహితం'

నవతెలంగాణ-తిరుమలగిరి

దేశ ప్రధాని నరేంద్ర మోడీ కులాన్ని ప్రస్తావించి అతను బీసీ కాదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేయాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అద్దంకి దయాకర్ ప్రధానమంత్రి కులాన్ని గురించి ప్రస్తావించటం అన్యాయమని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఏ కులం వీరిద్దరూ చెప్పగలరా అని ప్రశ్నించారు. మంత్రి హొదాలో ఉన్న రేవంత్ రెడ్డి, విద్యావంతుడైన అద్దంకి దయాకర్ ఈ రకమైన వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేయడం అర్ధరహితం అన్నారు. కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ కులం గాని మతం గాని పుట్టుపూర్వోత్తరాలు తెలియని వ్యక్తులు ప్రధానమంత్రిపై వాక్యాలు చేయడం శోచనీయమని అన్నారు. ఇందిరా గాంధీ కుటుంబానికి సంబంధించిన ఏ వ్యక్తి కూడా బ్రాహ్మణ కులానికి సంబంధించిన వారు కాదని వారు బ్రాహ్మణ కులానికి సంబంధించి ఏ విధంగా నిరూపించగలరని అన్నారు. ఈ విషయంపై బ్రాహ్మణ సంఘాల ద్వారా వివేకరణ చేసుకోవచ్చని చెప్పారు.రాజీవ్ గాంధీ తండ్రి గారు ఫిరోజ్ ఖాన్ ముస్లింకి సంబంధించిన వ్యక్తి రాజీవ్ గాంధీ సతీమణి సోనియాగాంధీ ఇటలీకి చెందిన వ్యక్తి క్రిస్టియన్ ఈ రకంగా రాహుల్ గాంధీ బ్రాహ్మణ వ్యక్తి ఎలా అవుతానని ప్రశ్నించారు. బ్రాహ్మణవాద కుటుంబము జవహర్లాల్ నెహ్రూ తోనే అంతమైందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజయం రానుందని అన్నారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటి కూడా నెరవేర్చలేదని ప్రత్యేకంగా ఉపాధ్యాయులకు ఇచ్చినటువంటి వాగ్దానాలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. ఉపాధ్యాయులకు ఐదు డిఏలు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం ఏర్పాటు చేసి సంవత్సరం అయినా కూడా ఒక్కటి కూడా అమలుపరచలేదని ఆరోపించారు. నాలుగు సంవత్సరాలకు వేయవలసిన పిఆర్సి కమిటీ ఇంతవరకు వేయలేదని ఆరోపించారు. ముందు ఇచ్చిన 317 జీవో అమలు పరస్తానని ఇంతవరకు అమలు పరచలేదని అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో టీచర్లకు ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులకు 12 లక్షల వరకు ఆదాయం పన్ను రాయితీ ఎంతో మెరుగైందని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు బిజెపి అభ్యర్థిని సర్వోత్తమ్ రెడ్డిని గెలిపిస్తే సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తారని చెప్పారు. అదికార పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే కేవలం నామమాత్రంగా ఉంటారని అదే ప్రతిపక్ష అభ్యర్థి గెలిపిస్తే ప్రశ్నించే గొంతుతో తయారై ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దీన్ దయాల్, మూల వెంకటరెడ్డి, మేకల శ్రీనివాస్ రెడ్డి, మూల వెంకటేశ్వర్లు, కొండ సోమయ్య, ఫోలకం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ యువజన సంఘానికి స్థలం కేటాయించాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

శ్రీ భగత్ యువజనసంఘానికి సర్వేనెంబర్ 1026 లో కేటాయించిన 0.02 గుంటల భూమిని కేటాయించాలని కోరుతూ, ఆ సంఘం సభ్యులు మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో భగత్‌సింగ్ యువజన సంఘం సభ్యులు సబ్బన్ సుభాష్, బండ శ్రీనివాస్, పాశీకంటి శ్రీనివాస్, నీలం వెంకట స్వామి, ఆడెపు రాములు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



తుర్కపల్లి కాల్వను పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం వడపర్తి, హన్మాపురం చెరువులకు వచ్చే తుర్కపల్లి కాల్వను పల్లెపహాడ్ వద్ద భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిగువకు నీటి విడు దలపై రైతులతో చర్చించారు.



జీనియస్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

నవతెలంగాణ-భువనగిరి



జీనియస్ పాఠశాలకు చెందిన ఎల్కేజీ యూకేజీ విద్యార్థులు మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా హెడ్ పోస్టాఫీస్ భువనగిరి, రైతుబజార్‌లో సందర్శించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు పోస్టాఫీస్ ప్రాముఖ్యతను ,రైతుబజార్‌లో జరిగే క్రయవిక్రయాలను గురించి విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బి.స్వర్ణలత మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి క్షేత్రస్థాయి పర్యటనలు వారికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో రు క్లాస్ టీచర్స్ తులసి, రాణి, మంగ, స్వాతి, రిజ్వాన, సౌజన్య, వీటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

మంత్రి దామోదర రాజనర్సింహకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి

మాదిగల చిరకాల వాంఛ ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లు ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి గ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి త్వరలోనే చట్టరూపం దాల్చాలని మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులతో దామోదర రాజనర్సింహ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులను కలిసి బొకే,శాలువాతో మంగళవారం సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు ద్వారా మాదిగ, మాదిగ అనుబంధకులాల్లో విద్య, ఉద్యోగరంగాల్లో అవకాశాలు పెరుగుతాయన్నారు.వర్గీకరణ వల్ల ఏ కులాన్ని అన్యాయం జరగదన్నారు. బేగంపేటలోని టూరిజం ప్లాజాలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు మాదిగ అనుబంధ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం దేశంలోని ఎస్సీ వర్గీకరణ అమలుకు శ్రీకారం చుట్టిన తొలి రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల కోసం జరిగిన పోరాటంలో అమరులైన వారి కుటుంబ సభ్యులను మంత్రి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, లక్ష్మీకాంతారావు, మాజీ మంత్రులు మోత్కుపల్లి నర్సింహులు, ఎ.చంద్రశేఖర్, ఆచార్య మల్లేశం, మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజాసంఘాలు నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపును కోరుతూ ప్రచారం

నవతెలంగాణ-బొమ్మలరామారం

బీజేపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమరెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ వినోద్‌నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో చీకటిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవీందర్‌రెడ్డి, రామాగౌడ్, రవిశంకర్, మహేష్‌గౌడ్, గణేష్ పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలకేంద్రంలో లంబాడీ హక్కుల పోరాట సమితి యువ నాయకుల ఆధ్వర్యంలో సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో, చీకటిమామిడి హైస్కూల్, బొమ్మలరామారంలోని మోడల్‌స్కూల్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీలోని విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లంబాడీ హక్కుల పోరాట సమితి బోనగిరి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్‌నాయక్,ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి,బీజేపీ మండల అధ్యక్షులు వినోద్‌నాయక్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి,జీవీఎస్ జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ అరుణ్ నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ మండల ఉపాధ్యక్షులు నరేష్‌నాయక్, సేవాలాల్ సేన యూత్ సభ్యులుతిరుమలగిరి,గౌరవ అధ్యక్షులుఅశోక్, కుమార్, అధ్యకుడు తేజనాయక్, నరేష్‌నాయక్, సాగర్‌నాయక్, సాయినాయక్,రాజశేఖర్‌నాయక్,నితిన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.



రూ.10వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పట్టణంలోని మూడో వార్డు రాయగిరిలో చింతల శంకర్, మ.మణెమ్మ కూతురు వివాహానికి ఎస్ఎస్ఎ ఫౌండేషన్ చైర్మెన్ శనిగల సాయి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్ఎ ఫౌండేషన్ ఎప్పుడు ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటుందన్నారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలంలోని లోతుకుంటలోగల కేజీబీవీ పాఠశాలలో వంట మనిషిగా పనిచేస్తున్న ధ్యానబోయిన మల్లమ్మ గతనెలలో ప్రమాదవశాత్తు మృతిచెందారు. మృతురాలి కుటుంబానికి మండలంలోని ఉపాధ్యాయ సంఘాల సభ్యుల సౌజన్యంతో వారి కుటుంబ సభ్యులకు మంగళవారం రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుంకోజు భాస్కర్, కెజివిబి ప్రత్యేక అధికారి దుర్గ, అమృతం, ఆలకుంట్ల శ్రీనివాస్, సురకంటి అనిత, కల్లూరి రమేష్, ప్రభాకర్, జిలాని, నవీన్, శివరంజని, కీర్తి, ఆఫా తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో ఎమ్మెల్సీ కవితకు స్వాగతం

నవతెలంగాణ-చౌటుప్పల్

సూర్యాపేట జిల్లాలోని పెద్దగట్టు జాతరకు వెళ్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వద్ద కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ నాయకులు ఆమెకు పూల మాలలు, శాలువాలతో ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మునుగోడు నియోజకవర్గ ప్రధానకార్యదర్శి ముటుకులోజు రాఘవ, నాయకులు తొర్పునూరి నర్సింహాగౌడ్, ఎమ్‌డి.ఫర్హాన్, ఇమిడి ఈశ్వర్, సిలివేరు విజయ్‌కుమార్, పన్నాల శశిధర్‌రెడ్డి, గంగదేవి శివ, ఊదరి రాకేశ్, చరణ్, ఇమ్రాన్, శామల చింటు పాల్గొన్నారు.



కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీగా బొట్ల కవిత

నవతెలంగాణ-మోటకొండూరు



గాంధీభవన్‌లో మంగళవారం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునితారావు, జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ చేతుల మీదుగా మండల కేంద్రానికి చెందిన బొట్ల కవితను జిల్లా జనరల్ సెక్రెటరీగా ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌లో జిల్లాకు కేటాయించింది సున్నా

నవతెలంగాణ-భువనగిరి



ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర వార్షిక బడ్జెట్ పేదలు యువత రైతులు మహిళలకు కార్మికులకు ప్రాధాన్యతిస్తున్నామని మాటలు చెప్పి కేటాయింపుల్లో మాత్రం భారీ కోతలు విధించారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్, సీపీఐజిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బేజాడికుమార్ విమర్శించారు.మంగళవారం కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిదవసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల బడ్జెట్ కాకుండా పెద్దల బడ్జెట్‌గా బడా కార్పొరేట్ శక్తులకు మేలు చేసేదిగా ఉందన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్లో రూ.47 వేల కోట్ల విలువ చేసే వాటాలను ప్రయివేట్, కార్పొరేట్ శక్తులకు విక్రయించాలని కేంద్రం నిర్ణయించడం దారుణమన్నారు. బీమా రంగంలో 100శాతం ఎఫ్‌డీఐలను అనుమతిస్తూ దేశీయ బీమాసంస్థలను ప్రమాదంలో పడేసే విధంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. 0శాతం పేదరికం లక్ష్యం అంటూనే ఆ వర్గాల ఉన్నతి కోసం తీసుకున్న చర్యలను మాత్రం ఎక్కడ కూడా వెల్లడించలేదని విమర్శించారు.బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఒకరకంగా మిగతా రాష్ట్రాలకు ఒకరకంగా బడ్జెట్ కేటాయింపు జరిగిందన్నారు. కేంద్ర బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. ప్రధానంగా మూసీ ప్రక్షాళన కోసం, యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధి కోసం బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు.జిల్లాలో వైద్య సదుపాయం అందించే ఎయిమ్స్ మాటే లేదన్నారు. రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వూసిలేకుండా ఉందని, దళితులు గిరిజనులకు బడ్జెట్ వాటాలో పెంచాల్సింది పోయి తగ్గించడం ఏంటని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, కొల్లూరి రాజయ్య,సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సిరిపంగి స్వామి, మాయ కృష్ణ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బోలగాని జయరాములు, దయ్యాల నరసింహ.గడ్డం వెంకటేష్, నాయకులు మేక అశోక్‌రెడ్డి, మంగ నరసింహులు, పల్లెర్ల అంజయ్య, సీపీఐ నాయకులు కళ్లెం కృష్ణ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు సహదేవ్, రాజయ్య, కొమురయ్య ప్రజా సంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, గంటేపాక శివ, చింతల శివ, కొండమడుగు నాగమణి, మాటూరి కవిత, సబిత, కొండ అశోక్, బందేల ఎల్లయ్య, వనం రాజు, వల్లబుదాసు రాంబాబు, శ్రీకృష్ణ, నరేష్ పాల్గొన్నారు.

నల్గొండ చౌరస్తాను సుందరంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలోని ప్రధానమైన నల్గొండ చౌరస్తాను సుందరమైన చౌరస్తాగా తీర్చిదిద్దుతానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు నల్లగొండ చౌరస్తా నుండి బ్రహ్మంగారి గుడి ప్రక్కన నుండి తీర్థం కాల్వ వరకు మురికి కాలువను నిర్మాణం చేస్తామని ఎమ్మెల్యే మంగళవారం నల్గొండ చౌరస్తాను సందర్శించారు. అక్కడ ఉన్న న్యూరామ్ నగర్ కాలనీ ప్రజలు, శారద అపార్ట్మెంట్స్, సీతానగర్ పోచమ్మ వాడ పెద్దలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ ప్రాంతంలో ఉన్న ప్రధానమైన ఈ చౌరస్తాను. అభివృద్ధి చేసి సుందర్ భువనగిరిలోనే నెంబర్‌వన్ చౌరస్తాగా మారుస్తానని చెప్పారు.త్వరలోనే ఈ మురికి కాలువ డ్రయినేజీ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని, మంచి టెక్నికల్ ఆర్కిటెక్చర్‌ను తీసుకొచ్చి పట్టణంలోని చౌరస్తాల సుందరీకరణ త్వరలో ప్రారంభిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మెన్ అవేస్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, మాజీ కౌన్సిల్ బోర్ర రాకేష్, కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, కొలుపుల రమేష్, సిర్పంగ నాగరాజు, ఉడుత రమేష్ పాల్గొన్నారు.



ఆత్మగౌరవ సభకు తరలివెళ్లిన గ్రామీణ వైద్యులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

హైదరాబాద్ ఇందిరా పార్కు నందు నిర్వహించే గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ సభకు యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీణ వైద్యులు మంగళవారం తరలివెళ్లారు.ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లా డుతూ సభకు ముఖ్య అతిథు లుగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, ఎమ్మెల్సీ ప్రొ కోదండరాం, రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజు, ఆర్ఎంపీ,పీఎంపీ సంఘాల అధ్యక్షులు అధిక సంఖ్యలో వైద్య మిత్రులు పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అనుభవవైద్యుల సంఘం అధ్యక్షుడు కొండ సోమయ్య పాల్గొన్నారు .

ఫుట్‌పాత్ వ్యాపారులను బెదిరించడం మానుకోవాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ఆర్ అండ్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేరు చెప్పి ప్రభుత్వాస్పత్రి ఎదురుగా ఉన్న ఫుట్‌పాత్ వ్యాపారులను ,బెదిరింపులకు పాల్పడడం మానుకోవాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ హెచ్చరించారు. ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఫుట్‌పాత్ వ్యాపారులతో కలిసి , వ్యవసాయ మార్కెట్ వద్ద జీడికల్ రోడ్డు వైపుకు నిర్మాణం చేపట్టిన వ్యాపార సముదాయాలను ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ కానుకొని ఉన్న ప్రహరీ పక్కన ఫుట్‌పాత్‌లో వెల్డింగ్‌షాపులు,వడ్ల కమ్మరి,ఇతర వ్యాపార సముదాయాలలో పేదలను కలిశానన్నారు.కొంతకాలంగా మార్కెట్ కార్యాలయం లోపల వ్యాపార నిమిత్తం షట్టర్లు నిర్మించుకున్న కొంతమంది యజమానులు, మార్కెట్ ప్రహరీ అవుతల ఉన్న వ్యాపార సముదాయాలను తొలగించాలని ఒత్తిడి చేస్తున్నట్టుగా తెలియ జేశారు."నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ప్రహరీని మేము తొలగిస్తామని, ప్రహరీ ఎదురుగా ఉన్న మీ షాపులను తొలగించాలని..మాకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అండ ఉందని..మీరు మమ్మల్ని ఏమి చేసుకోలేరని" పుట్ పాత్‌పై బతుకుతున్న వారిని బెదిరిస్తున్నట్లుగా పుట్ పాత్ వ్యాపారులు వాపోయారని చెప్పారు. వ్యవసాయ మార్కెట్‌లో నిర్మించిన వ్యాపార సముదాయాలు నిబంధనల ప్రకారం మార్కెట్‌కు ధాన్యం తీసుకువచ్చిన రైతులకు అవసరాలకు అనుగుణమైన వ్యాపారం చేపట్టాలని, రైతులకు అవసరమైన వస్తువులను మార్కెట్ లోపలే అమ్మాలని,బార్ దాన , గన్నీ బ్యాగులు ఇతర వ్యవసాయ వస్తువుల వ్యాపారం చేయాల్సి ఉండగా నిబంధనలు అతిక్రమించి చిరు వ్యాపారులను బెదిరిస్తున్నారని చెప్పారు. షట్టర్లకు జీడికల్ రోడ్డు వైపులా ఉన్న మార్కెట్ ప్రహరీని తొలగించి కమర్షియల్ వ్యాపారం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.దీనికి కొంతమంది అధికారులు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. పరిశీలించిన అనంతరం ,మార్కెట్ సెక్రెటరీతో విచారించగా వారికి మార్కెట్‌గోడను తొలగించడం కొరకు ఎలాంటి అనుమతులు లేవని , సమస్యను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలియజేశారు. మార్కెట్ వద్ద ఫుట్పాత్ వ్యాపారుల తో కలిసి మార్కెట్లో షట్టర్లు నిర్మించుకున్న యజమానుల తీరుకు నిరసనగా మార్కెట్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు.స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కల్పించుకొని, కొంతమంది వ్యక్తుల లబ్దికోసం దాదాపు 40 కుటుంబాలను రోడ్డును పడకుండా ఆలోచన చేసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి పేదలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఘనగాని మల్లేశం, మిట్ట శంకరయ్య, ఎండి మతిన్, మాదాని నవీన్, బర్ల సిద్దులు, ఎండి అఖిల్, ఖలీల్, ఆలకుంట్ల యాదగిరి,కొత్తోజూ భీష్మాచారి, కుత్తోజు లవకుమార్,ఆలేటి నర్సింహాచారి, ఎండి అఫ్జల్, పబ్బోజు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

రామానందతీర్థ గ్రామీణ సంస్థలో ఉచిత శిక్షణాకోర్సులు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండల పరిధిలోని జలాల్‌పూర్ గ్రామ స్వామి రామానందతీర్థ గ్రామీణసంస్థ దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం కింద గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు స్వయంఉపాధి కోర్సులలో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మెన్ కిశోర్‌రెడ్డి తెలిపారు. బేసిక్ కంప్యూటర్స్ డాటా ఎంట్రీ ఆపరేటర్ మూడున్నర నెలలు ఇంటర్మీడియట్ పాస్ కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్ మూడున్నర నెలలు,ఇంటర్మీడియట్ పాస్ కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్ మూడు న్నర నెలలు, ఇంటర్మీడియట్ పాస్. సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేరు నాలుగు నెలలు పదో తరగతి పాస్ ఎలక్ట్రిషన్ డెమోస్టిక్ 5 నెలలు పదో తరగతి పాస్ ఐటీఐ ఉన్న వారికి ప్రాధాన్యత కల్పించబడునన్నారు.సోలార్ సిస్టం ఇన్స్టిలేషన్ మరియు సర్వీస్ 4 నెలలు పదవ తరగతి పాస్ ఐటిఐ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు మంచి అవకాశం సద్వినియోగం.చేసుకోవాలని అన్నారు. ఉచిత శిక్షణ హాస్టల్ భోజన వసతి తో పాటు ఉద్యోగం కల్పించబడును , 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండి గ్రామీణ అభ్యర్థులై ఉండాలన్నారు. చదువు మధ్యలో ఆపిన వారు అర్హులు కారన్నారు..అర్హత కలిగిన వారు స్టడీ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్ ఆధార్ కార్డు, రేషన్ కార్డు పాస్ ఫోటో ఫిబ్రవరి 24.. సోమవారం.సంస్థలో హాజరు కావాలన్నారు. మిగతా వివరాలకు ఫోన్ నెంబర్ 913390811, 9133908000, 913390822 సంప్రదించాలన్నారు.



ప్రజాచైతన్య కళాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక ఎన్నికలు-ఓటరు చైతన్యంపై జిల్లావ్యాప్తంగా ప్రజా చైతన్య కళాయాత్ర నిర్వహిస్తున్నట్టు ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ప్రజాచైతన్య కళాయాత్ర పోస్టర్ ను ప్రజానాట్య మండల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడారు. స్థానిక ఎన్నికలో ప్రజాసమస్యలపై పోరాడే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గ్రామ అభివృద్ధిని సాధించాలి-- అవకాశవాదులు స్వార్థపరుని ఓడిద్దామన్నారు.ప్రజానాట్యమండలి కళ కళ కోసం కాదు..కళ ప్రజల కోసం, కళా ప్రగతి కోసం అన్నారు. ప్రజల బాధలు ,గాథలను కళారూపాలతో ప్రదర్శిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నామని తెలిపారు. ప్రజా వ్యతిరేకవిధానాలను అవలంబించే పాలకవర్గాలకు పాటనే పోరాట ఆయుధంగా మలచి ముందుకుపోతుందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ విప్లవ పోరాటం నుండి నేటి సామాజిక అంశాలపై పోరాటాల వరకు తెలుగు నేలపై ప్రజానాట్యమండలి పాత్ర అద్వితమైనదన్నారు. అక్షరాస్యత ఉద్యమంలో వేలాది మంది కళాకారులు లక్షలాది మంది నిరక్షరాస్యులకు అక్షర దీపాలై వెలుగు నింపారన్నారు.ప్రజల్లో ఉన్న అంధవిశ్వాసాలను,సామాజిక సమానతలను రూపుమాపుతూ నిత్యం ప్రజలగొంతుకై ముందుకు పోతుందన్నారు. రాబోయే స్థానికఎన్నికల్లో ప్రజలు నిస్వార్థంగా,నిజాయితీగా ప్రజలకు సేవ చేసే ప్రజా నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఓటర్లను కొనుగోలు చేసి మద్యంతో గ్రామాల్లో ఏరులై పాలించి గెలిచి గద్దెనెక్కి మనల్ని దోచుకునేందుకు పాలకులు కొందరు చూస్తున్నారన్నారు.గ్రామీణ ప్రజలను చైతన్యం చేసేందుకు యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా 17 మండలాల్లో ప్రజానాట్యమండలి మార్చి 5వ తేదీ నుండి 15 వరకు ప్రజా చైతన్యకళాయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లాఅధ్యక్షులు గంటెపాకశివకుమార్, రాష్ట్ర కమిటీసభ్యులు దేశపాక రవి, జిల్లా ఉపాధ్యక్షులు కొలుపుల వివేకానంద, గంటెపాక శ్రీకృష్ణ, తుర్కపల్లి నరేష్ పాల్గొన్నారు.



తంగడపల్లి చెరువులోకి పిలాయిపల్లి కాలువను మళ్లించాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు మన్నె నర్సిరెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

పిల్లాయిపల్లి కాలువ నుండి తంగడపల్లి చెరువుకు మూసీ జలాలను మళ్లించాలని మెట్టు సుదర్శన్‌రెడ్డి సమక్షంలో సదస్సు నిర్వహించారు. మంగళవారం దామెర గ్రామంలోని శ్రీ బాలాజీ ఫంక్షన్ హాలులో శ్రీశ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి నిర్వహించిన రైతుల సమావేశం బోయిని ముత్యాలు యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. నిర్వహించారు.ఈ సందర్భంగా మన్నె నర్సిరెడ్డి మాట్లాడారు.దశాబ్దాలుగా సంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ మండలాలకు శాశ్వత సాగునీరు వనరులు లేకపోవడం రైతులు నానాకష్టాలు పడుతున్నారన్నారు. తంగడపల్లి దామెర చింతలగూడెం గుడిమల్కాపురం గ్రామాల రైతులు కరపత్రాలతో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.సాగునీటి జలాలు లేక రైతులు గ్రామాల్లో వేసిన వరి పంటలు ఎండిపోతున్నాయి అని నర్సిరెడ్డి అన్నారు. రైతు లక్షల పెట్టి వందలకొద్దీ బోర్లు వేస్తున్నప్పటికీ నీరు లేక అప్పుల ఊబిలోకి కూరుకుపోయి ఆత్మహత్యలకు దారి తీసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.గ్రామ ప్రజలు పార్టీల కతీతంగా ఒక్క తాటిపైకి వచ్చి సాగు నీరుసాధించుకోవాలని సూచించారు.అనంతరం మెట్టు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మండలవ్యాప్తంగా గ్రామాలలో తక్షణమే కమిటీలు వేసుకొని పెద్ద ఎత్తున సాగునీరు సాధించడం కోసం ఉద్యమాలు చేస్తామని తెలిపారు. సాగునీరు తెప్పించడంలో ప్రభుత్వాన్ని శాంతియుతంగా ఒప్పించి సాధించాలన్నారు.ఈ సమావేశంలో మల్లెపల్లి ప్రముఖరెడ్డి, మన్నే చిత్రసేనారెడ్డి,దోనోరు జైపాల్‌రెడ్డి,చేకూరి ఈద్దయ్య,గట్టు వెంకటేష్ ,గుండేబోయిన సత్యనారాయణ, జాల నరసింహ,నారెడ్డి అంజిరెడ్డి,మదిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి జలసాధన సమితి సభ్యులు కంచరకుంట్ల వెంకట్‌రెడ్డి,ముత్యాల భూపాల్‌రెడ్డి,కొంతం అనంతరెడ్డి,మాజీ సర్పంచ్ గోపి,సుధాకర్,మారగోని అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో సాయి చైతన్య విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-మోత్కూర్



భువనగిరిలో ఈనెల 16న నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మోత్కూర్ సాయి చైతన్య విద్యార్థులు బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించి ప్రభంజనం సృష్టించారని ఆ పాఠశాల డైరెక్టర్ బి.రవీం దర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. 15 మంది విద్యార్థులు పాల్గొని 7 బంగారు, 4 వెండి, 6 కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. కటా విభాగంలో జె.శివ కుమార్, ఈ.అఖిల్ తేజ్, జి.ఉపేందర్, ఎం.హర్షవర్ధన్, ఎస్. సాక్షిలు గోల్డ్ మెడల్స్, బి.అభినాష్, డి.కృష్ణసాయి, ఆర్.యషశ్రీ, సిల్వర్ మెడల్స్, జె.వెంకటేష్, బి.శాంతి, పి.ప్రదీప్,ఎం.మనుతేజ్, ఎస్.ధనుష్, ఏ.రాకేష్, డి.కృష్ణ, సాయి లు బ్రాన్జ్ మెడల్స్ సాధించారని తెలిపారు. స్పారింగ్ విభాగంలో ఎం.మనుతేజ్ గోల్డ్ మెడల్, డి. కృష్ణసాయి, ఎం.హర్షవర్ధన్ లు సిల్వర్ మెడల్ సాధించారని తెలిపారు.మెడల్స్ సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ బి.రవీందర్‌రెడ్డి, కరాటే మాస్టర్ అన్నెపువెంకట్ అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

బుధవారం | ఫిబ్రవరి 19, 2025 | www.navatelangana.com

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ- నకిరేకల్



నియోజకవర్గ కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన వెంత్రపగడ అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, నాయకులు వంటేపాక అంబేద్కర్, మేడి వెంకన్న, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వంటేపాక యాదగిరి, పందిరి సతీష్, చెనగొని రాజశేఖర్ గౌడ్, వంటేపాక నక్షత్, నల్లగొండ మహేష్, వంటేపాక విక్రమ్, వంటేపాక విష్ణు, వంటేపాక లక్ష్మయ్య, చింతయ్య, సైదులు, యాదయ్య, వంటేపాక వెంకన్న పాల్గొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



మిర్యాలగూడలోని పలు పేద కుటుంబాలకు ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకులు, సామాజికవేత్త ధీరావత్ హన్యానాయక్ మంగళవారం 5కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వికలాంగులకు, దివ్యాంగులకు, పేద కుటుంబాలకు చెందిన 85 కుటుంబాలకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు రమాబాయి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సద్గురు సంతోష్ సేవాలాల్ మహారాజ్ జీవిత ఆశయాలను సాధించాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత ఆశయాలను సాధిస్తూ ప్రతిఒక్కరూ ఉన్నతస్థాయికి ఎదగాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం శ్రీ సద్గురు సంత్‌సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని రావిభద్రారెడ్డి గార్డెన్స్ నందు జయంతి నిర్వహించారు. ముందుగా సంత్ సేవాలాల్ చిత్రపటానికి కలెక్టర్, బంజారా ఉత్సవ కమిటీ సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థికంగా ఎదగాలంటే చెడు వ్యసనాలకు గురికాకుండా మంచిమార్గంలో నడవాలన్నారు. సంత్ సేవాలాల్ బంజారా వారి కొరకే కాకుండా యావత్ జాతికి కూడా మార్గదర్శకమన్నారు. ముఖ్యంగా పేదస్థితి నుండి ఉన్నతస్థాయికి ఎదగాలంటే తరతరాలను మార్చేది చదువు ఒక్కటే నన్నారు. జీవితంలో మంచిగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదిగి సమాజంలో మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. జీవితంలో ముఖ్యంగా పదవ తరగతి అనేది చాలా కీలకమైనదన్నారు. దానికి అనుగుణంగా జిల్లాలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి పదవ తరగతి చదివే విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్‌అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శోభారాణి, టీజీఓఎస్ కోశాధికారి ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్, ఎంపీడీఓ, బంజారా ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



యుడైస్ ప్లస్ పోర్టల్‌లో సమాచారం పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలోని పాఠశాలల్లో గల మౌలిక వసతుల సమాచారం, ఉపాధ్యాయుల సమాచారం, విద్యార్థుల సమాచారం కొరకు ఉద్దేశించిన యుడైస్ ప్లస్ పోర్టల్‌లో సమాచారాన్ని పరిశీలన చేసి మార్పులు ఏమైనా ఉంటే సరిచేసి సమాచారాన్ని నిక్షిప్తం చేసేందుకు జిల్లాలోని అన్ని మండలాల ఎంఐఎస్ కోఆర్డినేటర్లు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఈ నెల 18 నుండి 20వ తేదీ వరకు మూడు రోజుల కార్యశాలను కలెక్టరేట్ లో ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కే.సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యశాలలో ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ఉన్న మౌలికవసతుల సమాచారాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సరైన సమాచారాన్ని నిక్షిప్తం చేయాలన్నారు. జిల్లా కార్యాలయం నుండి వచ్చే సూచనలను తప్పక పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీ టి శ్రీహరి అయ్యంగార్, క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీ జే శ్రీనివాసులు, కమ్యూనిటీ మోబిలైజేషన్ కోఆర్డినేటర్ పి. లింగారెడ్డి, ఏఎస్ఓ ఎం. నరహరి, ఏపీఓ మహేష్, సిస్టం అనలిస్ట్ కరుణాకర్, వివిధ మండలాల ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సీఆర్పీలు పాల్గొన్నారు.



'కారణజన్ముడు కేసీఆర్'

నవతెలంగాణ- చండూరు

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జన్మించిన కారణ జన్ముడు కేసీఆర్ మళ్ళీ సీఎం అవుతారని చండూరు బీఆర్ఎస్ మండల నాయకులు వీరమల్ల స్వామి గౌడ్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా సోమవారం కెసిఆర్ ఫామ్ హౌస్ కి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2001 లో చావు నోట్లో తల పెట్టి ఓటరిగా ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన పోరాటం చరిత్రలో నిలిచి పోతుందని తెలిపారు. అన్ని వర్గాలను ఏకం చేసి 14 ఏండ్ల పాటు ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన కేసీఆర్ రాష్ట్ర పునర్నిర్మాణంలో కూడా అదే అకుంటిత దీక్షతో పాలన అందించారన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని. రాష్ట్రంలో ప్రస్తుత పాలనను చూస్తున్న ప్రజలు కాంగ్రెస్ పాలన పై విసుగెత్తారని అన్నారు. మళ్ళీ కేసీఆర్ సీఎం కావాలని, ప్రజారంజక పాలన కావాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పనస లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా, రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్

నవతెలంగాణ-భువనగిరి



రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసాను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాటల ప్రభుత్వంగానే ఉన్నదన్నారు. చేతల ప్రభుత్వంగా లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ రెండు లక్షల రుణమాఫీ నేటికీ అమలు చేయలేదన్నారు. రైతు భరోసా ఎకరాకి సంవత్సరానికి 15000 ఇస్తామని మాట మార్చి 12000 ఇస్తామని చెప్పినప్పటికీ నేటికీ రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ కాలేదన్నారు. మండలానికి ఒక గ్రామం పైలెట్ గ్రామంగా నిర్ణయించినటువంటి గ్రామాలలో మాత్రమే రైతు భరోసా డబ్బులు ఖాతాలలో పడ్డాయన్నారు. మిగతా గ్రామాలలోని రైతులకు ఎక్కడా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో పడలేదని అన్నారు. రబీ సీజన్ మధ్యలోకి వచ్చిందని, బోర్లు - బావుల కింద 15 రోజుల్లో వరి కోతలు రానున్నాయన్నారు. మార్చి రెండవ వారంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎండి.జహంగీర్, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మంగ నరసింహులు, బూరుగు కృష్ణారెడ్డి, కోట రామచంద్రారెడ్డి, పైళ్ల యాదిరెడ్డి, కందడి సత్తిరెడ్డి, చీరిక అలివేలు నాయకులు చీరిక సంజీవరెడ్డి, పొట్ట శ్రీను, మచ్చ భాస్కర్ పాల్గొన్నారు.



వీధి కబ్జా చేశారని.. దళితుల ధర్నా

నవతెలంగాణ-కోదాడ టౌన్

ఎవరన్నా స్థలాలు ఎకరాలు చెరువులు కుంటలు ఖబ్జా చేస్తూ ఉంటారు. కానీ ఓ గ్రామంలో వీధులను కూడా వదలకుండా ఖబ్జా చేయడంతో వీధిలో ఉన్న మాల కులస్తులు ఆందోళన వ్యక్తం చేసిన ఘటన కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. బాధిత స్థానికులు మాట్లాడుతూ కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గాంధీనగర్ కాలనీకి చెందిన పప్పుల పాపమ్మ ఇంటి ముందర వీధి కబ్జాకు గురికావడంతో వారి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. 12 అడుగుల బజారు అక్రమణకు గురైందని దీంతో వీధి మొత్తం గేదలు కట్టివేస్తూ నడవకుండా చేస్తున్నారని అడిగితే దూషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులను ఆశ్రయించిన పట్టించుకోవడంలేదని తక్కువ కులస్తులమని ఆక్రమణకు గురి చేసిన వారు దూషిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కొంతమంది తమ ఇంటి వద్ద వరకు వీధిలో ఇనుప కంచే వేశారని తెలిపారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పప్పుల పాపమ్మ, ఏసోబు, తిరపయ్య, పప్పుల కోటయ్య పిట్టల బాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం



- మున్సిపల్ మాజీ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు క్రీడలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసానికి దోహదపడ్తాయని చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లోని ప్రైమరీ సెక్షన్ విద్యార్థులకు లక్కారంలోని వీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో స్పోర్ట్స్ మీట్ - 2025 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. చిన్న పిల్లలు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని అలరించాయి. క్రీడాపోటీల విజేతలకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ముందంజలో ఉండాలని తెలిపారు. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, గాంధీ గ్లోబల్ కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, ఛైర్మన్ వెన్‌రెడ్డి సంధ్యారాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



'ఏండ్లు గడుస్తున్నా ..మాకు ఎదురుచూపులేనా'

నవతెలంగాణ-మర్రిగూడ

రిజర్వాయర్ పనులు స్టార్ట్ అయి 10 ఏండ్లు గడుస్తున్న ఇంకా మాకు ఎదురుచూపులే మిగులుతున్నాయని చర్లగూడెం రిజర్వాయర్ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రిజర్వాయర్ ముంపు గ్రామమైన మండలంలోని నర్సిరెడ్డి గూడెం గ్రామస్తులు మరోసారి రిజర్వాయర్ పనులను అడ్డుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. పలుమార్లు ఆందోళనలు చేపట్టిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మా గ్రామంలో ఇంకా కొంతమందికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం, ఇండ్ల స్థలాలు కేటాయించలేదని పేర్కొన్నారు. అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై గ్రామాన్ని కాలీ చేయాలంటూ తమపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. అధికారులు మా గ్రామంలో కొంతమందిని మచ్చిక చేసుకుని మాలో యూనిటీ లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. తమకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందే వరకు తమ ప్రాణాలను తెగించైన కొట్లాడుతామని పేర్కొన్నారు. పరిస్థితి ఉధృతంగా మారడంతో ఎస్సై.ఎం కృష్ణారెడ్డి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టం చేసి ఆందోళనను విరమింపజేశారు.



మృతుని కుటుంబానికి పరామర్శ, సాయం

నవతెలంగాణ-కోదాడ టౌన్

ఆపదలో ఉన్న పండ్ల వ్యాపారస్తుల సంఘ సభ్యులను ఆదుకోవడానికి సంఘం అండగా ఉంటుందని ఆ సంఘ గౌరవ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలో పండ్ల పండ్ల వ్యాపారస్తుడు మస్తాన్ అనారోగ్యంతో వారి నివాసంలో మృతి చెందాడు. కాగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి మస్తాన్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సంఘ అధ్యక్షులు షేక్ షమీఉల్లా, ఇస్మాయిల్, సుభాని, జానీ మియా, సున్ని, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అన్నెపర్తి శేఖర్ అరెస్టు అప్రజాస్వామికం

నవతెలంగాణ - చండూరు



ఆర్థిక లావాదేవీల విషయంలో ఒక వ్యక్తిపై దాడిచేశారనే కారణంతో మాజీ కౌన్సిలర్ దళిత నాయకుడు అన్నెపర్తి శేఖర్ ని అప్రజాస్వామికంగా అర్ధరాత్రి అరెస్ట్ చేయడం అన్యాయమని మాదిగ సామాజిక వర్గ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం మండలానికి చెందిన మాదిగ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జెడ్పీటీసీగా, మున్సిపల్ కౌన్సిలర్‌గా సేవలందించిన మాజీ ప్రజాప్రతినిధిని ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అర్ధరాత్రి భయభ్రాంతులకు గురిచేసేలా అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గి, చట్ట వ్యతిరేకంగా పోలీస్ అధికారులు వ్యవహరిస్తూ దళితులను గానీ, ఇతర పౌరులను గానీ అణచివేతకు గురిచేస్తే చూస్తూ ఊరుకోబోమని, అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ బద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. నిజంగా తప్పు చేసి ఉంటే విచారణ జరిపి, చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలే కానీ, రాజకీయ వ్యక్తిగత కక్షలతో తప్పుడు కేసులు బనాయిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, పార్టీలకతీతంగా దళిత సంఘాల ఐక్య వేదిక ద్వారా నిరసనలు వ్యక్తం చేస్తామన్నారు. ఈ సమావేశంలో మాదిగ సామాజిక వర్గ ముఖ్య నాయకులు కురుపాటి సుదర్శన్, ఇరిగి గురునాథం, ఇరిగి రామన్న, నలగంటి రమేష్, అన్నెపర్తి యాదగిరి, తీగల అశోక్, నారపాక అంజి, యేసు, ఇరిగి దుర్గా ప్రసాద్, కురుపాటి శంకర్, ఇరిగి శంకర్, ఎల్పర్తి జగన్, ఇరిగి రామకృష్ణ, తరి సురేష్, ఇరిగి కుమార్, తలారి వెంకటేశ్వర్లు, దుబ్బ గణేష్, బుషిపాక నగేష్, అన్నెపర్తి శ్రీకాంత్ , మాజీ జెడ్పీటీసీ అన్నెపర్తి సంతోష పాల్గొన్నారు.

కృత్రిమ మేధస్సుపై అవగాహన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేటిక్స్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం బీటెక్ ఎంసీఏ విద్యార్థులకు కృత్రిమ మేధస్సు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డీప్ లర్నింగ్ మెథడ్స్ పై ఒకరోజు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు ఆచార్య కృష్ణ సిబిఐటి కళాశాల అధ్యాపకులు డా లక్ష్మి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ వి.సుకన్య ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆచార్య కృష్ణ మాట్లాడుతూ ఇంటర్నెట్ అనుసంధానంతో ప్రాజెక్టుల రూపకల్పన, సమకాలీన అంశాలల్లో కృత్రిమ మేధ వినియోగం, ప్రాజెక్టుల రూపకల్పన, ఆరోగ్య రంగాలలో కృత్రిమ మేధా మెషీన్ లర్నింగ్ వినియోగంపై ప్రసంగించారు. డా లక్ష్మి శ్రీనివాసరెడ్డి కృత్రిమ మేధ డీప్ లర్నింగ్ నమూనాలు వాటి ద్వారా పరిష్కార మార్గాలపై విద్యార్థులకు వివరించారు. భూగర్భ జలాలు పశుపక్షాదుల పెంపకం, వ్యవసాయం వంటి రంగాలలో వీటిని విరివిగా వినియోగించే అవకాశాలపై పరిశోధనలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, విభాగ అధిపతి డా జయంతి, డా హరీష్ కుమార్, డా సంధ్యారాణి, సిహెచ్ స్వర్ణలత, జ్యోతి రాణి, రాజేశ్వరి దుర్గాప్రసాద్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంకోజు వెంకన్న మృతికి సంతాపం

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డుకు చెందిన సంకోజు వెంకన్న అనారోగ్యంతో మృతి చెందారు మంగళవారం మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కౌన్సిలర్ చౌగోని రాములమ్మ సైదులు, నాయకులు గంగాధర పద్మ, బొప్పని యాదగిరి, సమ్మెట అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

'బీసీల రాజ్యం రావాలని కోరుకున్న'



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రం సకల సంస్కృతికి సంప్రదాయాలకు నిలయమైతే ప్రత్యేకించి బహుజనులకు కొమురెల్లి మల్లన్న కొండగట్టు అంజన్న పెద్దగట్టు లింగన్న లను ప్రత్యేక ఇలవేల్పులుగా భావించి లక్షలాదిమంది బహుజన బిడ్డలు ప్రతి సాంస్కృతిక జీవన విధానం సాంప్రదాయాలు కాపాడుతున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం లింగమంతుల జాతరకు బీసీ ప్రతినిధులతో విచ్చేసిన ఆయన స్వామి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ భోజనాల ఇలవేల్పులను లక్షలాదిమంది భక్తులు వచ్చి కుటుంబ సమేతంగా దర్శించుకుని వెళ్తున్నారంటే లింగమంతుల స్వామి పై అసంచలమైన విశ్వాసాన్ని కలిగి ఉన్నారని దానికి ఇది నిదర్శనం అన్నారు. దేశవ్యాప్తంగా కులగాన జరిగేలా చూడాలని తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారం రావాలని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ బిడ్డలు విజయం సాధించాలని లింగమంతుని కోరినట్లు వెల్లడించారు. పెద్దగట్టు జాతరపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూడకుండా అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్ నాయుడు, ఈసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్, బీసీ నేతలు తన్నీరు రాంప్రభూ, ఉప్పల మధు యాదవ్, వెంకటనారాయణ, బూడిద మల్లికార్జున యాదవ్ సింగం నగేష్, ఎడిగా శ్రీనివాస్ గౌడ్, పానుగంటి విజయ్, నరసింహ నాయక్ పాల్గొన్నారు.

టీబీ రహిత దేశంగా మార్చటమే లక్ష్యం

నవ తెలంగాణ-గరిడేపల్లి

టీబీ రహిత దేశంగా మార్చడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని మండల వైద్యాధికారి డాక్టర్ వి నరేష్ కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని మంగళవారం గరిడేపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబి రహిత దేశంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం 100 రోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దీనిలో భాగంగా గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరు చేయూత అందించాలని ఆయన సూచించారు. టీబీ రహిత తెలంగాణగా మార్చడమే తమ ముందున్న లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీబి అనుమానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తించి నిర్వహిస్తామని తెలిపారు. గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 44 మందికి తెమడ పరీక్షలు చేశామని దీంతో పాటు 103 మందికి ఎక్స్ రే టెస్టులు చేశామని తెలిపారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ శారద, సూపర్వైజర్ అంజయ్య గౌడ్, ఎం ఎల్ హెచ్ పి లు అశోక్, సాయి, ఎస్ టి ఎస్ మమత, ఏఎన్ఎంలు కవిత, అంజలి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం ఫిబ్రవరి 19, 2025 www.navatelangana.com

దేవాలయాన్ని మరిపిస్తున్న శ్రీ రామకృష్ణ విద్యాలయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



శ్రీ రామకృష్ణ విద్యాలయంలో విద్యార్థుల క్రమశిక్షణ చూస్తుంటే విద్యాలయం దేవాలయంలా ఉందని ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం రాత్రి శ్రీ రామకృష్ణ విద్యాలయం 41 వ వార్షికోత్సవం, భగవాన్ రామకృష్ణ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రామకృష్ణ విద్యాలయం ఆలేరులో ఉండడం గర్వంగా భావిస్తున్నానన్నారు.వేల మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న పాఠశాల కరస్పాండెంట్ బండిరాజుల శంకర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, నాయకులు సంధినేని వెంకటేశ్వర రావు, నాయకులు సంధినేని రవీందర్‌రావు, బచ్చుపల్లి లింగా రావు, ఎస్. వెంకటే శ్వరరావు, మర్రి రామస్వామి, కందికంటి యాదగిరి పాల్గొన్నారు.



రూ.15 లక్షలు స్వాహా చేసిన విలేజ్ బుక్ కీపర్

- విచారణకు వచ్చిన అధికారులను , వీవోఏ ను గ్రామపంచాయతీలో నిర్బంధించిన మహిళలు
- స్టేషన్‌లో ఐకేపీ అధికారుల ఫిర్యాదు
- మోసపోయిన ప్రతి సభ్యురాలికి నయా పైసా పోకుండా న్యాయం చేస్తాం
- ఆర్ ఎం శ్రీలేఖ

నవతెలంగాణ- మునుగోడు

మహిళా సంఘాల ద్వారా స్త్రీనిధి రుణాలు తీసుకున్న సభ్యులు ప్రతినెల విలేజ్ బుక్ కీపర్ లకు చెల్లించే రుణాల డబ్బులను జమ చేయకుండా సొంతానికి వాడుకున్న సంఘటన మునుగోడు మండలంలోని కచలాపురం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది . బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ...కచలపురం గ్రామానికి చెందిన సుఖేందర్ విలేజ్ బుక్ కీపర్ గా విధులు నిర్వహిస్తూ మినీ బ్యాంకు ద్వారా గ్రామంలోని మహిళా సంఘాలతో పాటు గ్రామ ప్రజలకు లావాదేవీలను కొనసాగిస్తున్నారు . ప్రతినెల మహిళా సంఘం సభ్యులు ఇచ్చే శ్రీనిధి డబ్బులను గత కొంతకాలంగా బ్యాంకుల్లో జమ చేయకుండా



సొంతానికి వాడు కుంటున్నారు . ఆ గ్రామంలో స్త్రీనిధి రుణాలు ఎందుకు చెల్లించడం లేదు అని సంబంధిత మండలాధికారి విలేజ్ బుక్ కీపర్ ను పలుసార్లు మదలించినప్పటికీ చెల్లించడం లేదని చాకులు చెప్పుతూ కాలమెల్ల తీసుకొస్తుండడంతో అనుమానం వచ్చిన అధికారి సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయ వద్ద సమావేశ ఏర్పాటు చేశారు . స్త్రీనిధి రుణాలు తీసుకున్న సభ్యులు చెల్లించిన వివరాలను వెల్లడించడంతో , తము కట్టిన డబ్బులు ఎక్కడ పోయాయని వివో ఎ ను , ఐకెపి సిబ్బందిని గ్రామపంచాయతీలో మూడు గంటల పాటు నిర్బంధించారు . విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మహిళలకు సద్ది చెప్పి సిబ్బందిని బయటికి తీసుకొచ్చారు . అధికారులు చేసిన లెక్కలలో 11 లక్షల పైచిలుకు స్త్రీనిధి డబ్బులు సహాయం చేయడంతో పాటు సంఘాల ద్వారా చెల్లించే డబ్బు 4 లక్షల నుండి 6 లక్షల వరకు సొంతంగా వాడుకున్నట్లు తేలింది. మహిళా సంఘాల సభ్యులను మోసం చేసిన సుఖేందర్ పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఐకెపి అధికారులు ఫిర్యాదు చేశారు. సుఖేందర్ నుండి డబ్బులు రికవరీ చేయించి న్యాయం చేస్తానని ఏపీఎం హామీ ఇచ్చారు. మంగళవారం ఆర్ ఎం శ్రీలేఖ ఐకెపి కేంద్రానికి కార్యాలయానికి వచ్చి జరిగిన సంఘటనపై పూర్తి సమాచారాన్ని తెలుసుకున్నారు . మోసపోయిన సభ్యులకు న్యాయం చేసేందుకు మోసం చేసిన సుఖేందర్ నుండి ప్రతి పైసలు వసూలు చేస్తామని తెలిపారు.

సీపీఐ(ఎం) జిల్లా స్థాయి క్యాడర్ క్లాసులను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



మార్చి 1, 2వ తేదీల్లో భూదాన్‌పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు నిచ్చినారు. సోమవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో పిల్లాయిపల్లి గ్రామ శాఖ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా నర్సింహ మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు మాత్రం చేయడం లేదని విమర్శించారు.ప్రధానంగా రైతాంగానికి రుణమాఫీ ప్రకటించి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇంకా 40 శాతం మంది రైతాంగానికి రుణమాఫీ కాలేదన్నారు. రైతు భరోసా కూడా నేటికి అందరికీ అందలేదన్నారు. రైతు భరోసా విషయంలో ఇంకా ఒక స్పష్టమైన వైఖరి కూడా ప్రభుత్వం దగ్గర లేదన్నారు. మరోపక్క గౌరెల్లి నుండి భద్రాచలం వరకు నిర్మాణం చేస్తున్న రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ రేటు ఇచ్చే విషయంలో ప్రభుత్వం తమ అభిప్రాయం తెలియజే యాలన్నారు.సీపీఐ(ఎం) జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను సీపీఐ(ఎం) ఆలిండియా కమిటీ సభ్యులు బి.వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య క్లాసులు బోధిస్తారన్నారు. మార్చి ఒకటో తేదీన సాయంత్రం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పాల్గొంటున్నారని, ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని, క్లాసులకు తగిన సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి భిక్షపతి, మండల కార్యదర్శివర్గ సభ్యురాలు అందెల జ్యోతి, గ్రామ సభ్యులు పగిళ్ల లావణ్య, పగిళ్ల గంగారెడ్డి, పగిళ్ల మల్లారెడ్డి, అశోక్, బాతుక భిక్షపతి, కాగు నర్సింహ, కంజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా కార్యాచరణ

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వేసవిలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించా మని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారికి తెలిపారు.మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నుండి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.విద్యుత్ సరఫరా పై నిర్వహించిన సమీక్ష సందర్భంగా నల్గొండ జిల్లాలో వేసవిలో విద్యుత్తు సమస్యలను అధిగమించి సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సీఎస్ కు వివరిస్తూ గత సంవత్సరం విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం నాణ్యమైన విద్యుత్ సరఫరాకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. దేవరకొండ ప్రాంతంలో అదనపు ఫీడర్ ఏర్పాటుకు గుర్తించడం జరిగిందని , నల్గొండ జిల్లాలో విద్యుత్ కు ఎలాంటి సమస్య లేదని తెలిపారు. ప్రతిరోజు విద్యుత్ సరఫరా ను పర్యవేక్షించేందుకుగాను వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేశామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లు ప్రతిరోజు ఫీడర్ వారిగావిద్యుత్తు పై సమీక్షించాలన్నారు. రైతు భరోసా సమీక్ష సందర్భంగా వ్యవసాయ యోగ్యం కానీ సబ్ డివిజనల్ సర్వే నెంబర్ల డేటాను వారం రోజులలో రైతుభరోసా పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రతిరోజు తాగునీటి సరఫరాను సమీక్షించాలని, ,ప్రజాపాలన గ్రామసభల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించాలని, ఎన్నికలు ఉన్న జిల్లాలలో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత పంపిణీకి చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రతి బుధవారం రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల భోజనాన్ని తనిఖీ చేసి భోజనం చేయాలనానరు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణఅమిత్, వ్యవసాయ, పౌరసరఫరాలు, విద్యుత్,ఇరిగేషన్, మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, దేవరకొండ ,నల్గొండ ఆర్డీవోలు రమణారెడ్డి, వై. అశోక్ రెడ్డి, తదితర శాఖల అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

పోలీస్ స్టేషన్‌కొచ్చే వారితో సత్‌ప్రవర్తనతో మెలగాలి

- రాచకొండ సీపీ సుదీర్‌బాబు

నవతెలంగాణ -భువనగిరి.



పోలీస్‌స్టేషన్‌కొచ్చే వారితో సత్ప్రవర్తనతో మెళగాలని రాచకొండ సీపీ సుదీర్‌బాబు అన్నారు. భువనగిరి పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించారు. స్టేషన్ పరిసరాలతో పాటు, రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పనితీరు, వారికి ఏదైనా సమస్యలు ఉన్నాయా అని, పోలీస్ స్టేషన్ పరిధి ఏవార్డులో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏ విధంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్క రించాలన్నారు. బాధితులకు పోలీస్ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకం భరోసా కలిగించే విధంగా ప్రవర్తించాలన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్యల పై, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డీసీపీ రాజేష్‌చంద్ర, ఏసీపీ రాహుల్‌రెడ్డి, సీఐ, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

వేగవంతంగా పెద్దవాగు రైల్వేట్రాక్ పనులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో పెద్దవాగు పై ఉన్న రైల్వే ట్రాక్ ను కట్టుదిట్టమైన భద్రతతో రైల్వే అధికారులు భారీ క్రేన్ల సహాయంతో ఉదయం 6 గంటల నుంచి లే పనులు మొదలుపెట్టి 50 సంవత్సరాల క్రితం వేసిన సిమెంటు పట్టీ లను తొలగించి, అదునూతనంగా తయారుచేసిన డిమాండ్ పోల్స్ పట్టీలు వాటి స్థానంలో భారీ క్రేన్లతో తిరిగి అమర్చారు. దాదాపు నాలుగు నెలల నుండి ట్రాక్ మరమ్మతు పనులు రైల్వే అధికారులు సిబ్బంది చేస్తున్నారు. నూతన రైల్వే లైన్ పనుల కారణంగా వరంగల్, నుండి సికింద్రాబాద్, హైదరాబాద్ వెళ్లే పలు రైళ్లు ఓకే ట్రాక్పై నడిచాయి కొన్ని రైళ్లు రద్దు చేశారు. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తాయి. సికింద్రాబాద్, కాజీపేట రైల్వే ఉన్నతాధికారులు, డివిజనల్ స్థాయి ఉన్నతాధికారులు ,అధికారులు సిబ్బంది దాదాపు 200 మంది పనులలో పాల్గొన్నట్టు సమాచారం.వరంగల్ నుండి హైదరాబాదు ప్రయాణించే ప్రయాణికులు బస్సుల ద్వారా వెళ్లడంతో బస్సులలో రద్దీ పెరిగింది. అసలే బస్సుల కొరత దీంతో ప్రయాణికులు అధికంగా బస్సుల ద్వారా ప్రయాణించడంతో బస్టాండ్లలో బస్సుల కొరకు ప్రయాణికులు గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చింది. వారి క్రేన్ల సహాయంతో రైల్వే పనులు నడుస్తుండడంతో ఆలేరు మెయిన్ రోడ్డు గుండా వెళ్లే వాహనదారులు, ప్రజలు నిలబడి పనులను ఆసక్తిగా చూశారు.

గ్రామీణ వ్యవసాయంపై భాగస్వామ్య కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో మంగళవారం గ్రామీణ వ్యవ సాయంపై భాగస్వామ్య కార్యక్రమం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవ సాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్, యాదాద్రి జిల్లా ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థినుల వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ గ్రామీణ వ్యవసాయంపై భాగస్వామ్య విశ్లేషనాత్మక కార్యక్రమం లో భాగంగా సహజ వనరులు- వాటి వినియోగం, మౌలిక సదు పాయాలు, పంటలు, పరిస్థితిలు, సమస్యలు - సాధ్యమైన పరిష్కారాలు, అవసరాలు, మొదలగు అంశాలను గ్రామస్తుల, రైతుల, అధికారుల భాగస్వామ్యంతో తెలుసుకొని గ్రామ సామాజిక పటం, చపాతీ పటం, సమస్యల పరిష్కార చెట్టు, కాలక్రమం, ప్రధాన్యత ర్యాంకింగ్, కాలానుగుణ విశ్లేషణ పటాల ద్వార వ్యవసాయ కళాశాల విద్యార్థినులు- లక్ష్మీ భవాని, కైవల్య, వైష్ణవి, నేహా , అక్షితలు వివరించినట్లు తెలిపారు. అనంతరం వ్యవసాయ విద్యార్థినులు వరిలో అధిక దిగుబడికి పాటించాల్సిన మెళకువలను, ఎలుకల నివారణ చర్యల గురించి రైతులకు, గ్రామస్తులకు శిక్షణా కార్యక్రమం, గ్రామంలో వరిపంటను పరిశీలన చేసి, రైతులకు మొగి పురుగు నివారణచర్యలను తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయవిస్తరణఅధికారి ప్రసన్న, అభ్యుదయరైతులు మల్లేష్, చంద్రయ్య, భీమయ్య, రామచంద్రారెడ్డి, కంచి మల్లయ్య, మహిళాసంఘం సభ్యులు లక్ష్మమ్మ, వాణి పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- రాచకొండ సీపీ సుధీర్‌బాబు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పెద్దవాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని రాచకొండ సీపీ ,సుధీర్‌బాబు అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో మంగళవారం ఆయన భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర ట్రాన్స్‌పోర్టు డీసీపీ రమణారెడ్డిలతో కలిసి ఆలేరు పట్టణంలోని పెద్ద వాగును సందర్శించారు.ఇసుక అక్రమ రవాణా చేసిన, అక్రమంగా ఇసుక రవాణాను ప్రోత్సహిస్తూ డబ్బులు వసూళ్ల చేసిన వారిపై కేసులు నమోదు చేసి,కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా ను అరికట్టేందుకు ప్రభుత్వ ఆదేశాలతో పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. స్థానిక ప్రజలకు, ట్రాక్టర్ యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎస్ఐ రజనీకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

బోధన ప్రకరణాల మేళాతో సృజనాత్మకతను వెలికి తీయొచ్చు

నవతెలంగాణ-డిండి

మండలంలోని ఆకుతోటపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బోధన ప్రకరణాల మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గోపియా నాయక్ మాట్లాడుతూ బోధన ప్రకరణాల మేళా వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం, విద్య వైజ్ఞానికతను పెంపొందించడంలో విద్యార్థులు కేంద్రీకృత విద్యను ఆవలంభించడానికి ఉపయోగపడుతుందన్నారు. తవక్లాపురం స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎం కృష్ణమూర్తి తో పాటు ఆయన విద్యార్థులు ఏర్పాటు చేసిన తెలుగు, గణిత, పరిసరాల విజ్ఞానం, ఆంగ్ల స్టాల్స్ లను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉప్పుగంటి ప్రశాంత్ రావు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామేపల్లి లక్ష్మయ్య, ఎంపీపీఎస్ కందుకూర్ హెడ్మాస్టర్ శ్రీనయ్య, ఉపాధ్యాయులు విటల్, మధు, రాము, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిరుమర్తి మనోజ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు చిరుమర్తి మనోజ మర్యాద పూర్వకంగా కలిశారు. హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

కలెక్టర్‌ను కలిసిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి దంపతులు మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం నందు కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మండలంలో ప్రభుత్వ పాఠశాలల గురించి పాఠశాలలో చదువుతున్నే పదవ తరగతి విద్యార్థులకు తమ సొంత నిధులతో ఉచితంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసినట్టు తెలిపారు. అదేవిధంగా మండలంలో పలు అభివృద్ధి పనులు ,సమస్యల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎంపీపీ దంపతులు చేపడుతున్న సేవలను అభినందించారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి అన్నారు. ముదిగొండ వాగు నుంచి చెన్నారం గ్రామం మీదుగా రెండు ట్రాక్టర్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం అందడంతో మంగళవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో వెళ్లి ఇసుకను తరలిస్తున్నే రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు. వాటిని స్టేషన్‌కు తీసుకువచ్చి సీజ్ చేసి ఇసుకను తరలిస్తున్న ముంత నగేష్, ఆగులో తిరుపతయ్య లపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

యువతను రెచ్చగొట్టి జీవితాలు నాశనం చేయొద్దు


నవతెలంగాణ-నాగార్జునసాగర్



యువతను రెచ్చగొట్టి వారి జీవితాలు నాశనం చేయొద్దని క్యూ న్యూస్ అధినేత, ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్నను నాగార్జునసాగర్ ఓబిసి అధ్యక్షులు ఉంగరాల శ్రీను హెచ్చరించారు. మంగళవారం నాగార్జునసాగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంఘాల నాయకులతో కలిసి మాట్లాడుతూ రెడ్డిలు, బీసీలలో ఘర్షణ వాతావరణం కల్పించే విధంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతున్నాడని ఆరో పించారు. ఇటీవల మాజీ సీఎల్పీ నేత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి మరణించినట్లుగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసి బీఆర్ ఎస్ వారు శునకానందం పొందుతుంటే సదరు వ్యక్తి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు ఆ వ్యక్తిని పిలిపించారని తెలిపారు. ఈ విషయంలో ఎస్సైని దూషించావు అంత అవసరం ఏముంది , న్యాయపరంగా తాము పోతే మీకు ఏమీ అభ్యం తరం అని ప్రశ్నించారు . సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన సదరు ఆ వ్యక్తిని క్యూ న్యూస్ స్టూడియోకి పిలిపించి ఇండైరెక్టుగా ప్రోత్సహిస్తూ మాట్లాడడం సరికాదన్నారు. రచయిత్రి మొల్ల విగ్రహాన్ని నేషనల్ రోడ్డు అథారిటీ వారు తొలగించిన సంఘటనలో జానారెడ్డిని లాగడం తగదన్నారు. జానా రెడ్డి బీసీలను అణగదొక్కుతున్నాడని ఆరోపిస్తున్నావు , అలా అనగదొక్కితే నువ్వు బీసీ వే కదా జానారెడ్డి సహకారం లేకుండా ఏ విధంగా ఎంఎల్‌సి అయ్యావు అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ పదవి జానా రెడ్డి ,లక్ష్మారెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు పెట్టిన భిక్ష అని అది నీకు అవసరం లేకపోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు జంగయ్య, పగడాల నాగరాజు, ఈర్ల రామకృష్ణ, చిన్ని, బిన్నీ, సురేష్, శంకర్, యోహాన్, జనార్ధన్, రామ్మోహన్, వేణు, ముజీబ్, కాశీం, భాను, రోషన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్స్ అప్పగింత

నవతెలంగాణ-క్లాక్ టవర్



నల్గొండ పట్టణంలో రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల దొంగతనాలు జరిగి సుమారు 25 సెల్ ఫోన్స్ పోయాయి. రూరల్ పోలీస్‌లు సీఈఐఆర్ యాప్ ద్వారా ఫోన్లను గుర్తించి వాటిని కొట్టేసిన వారి దగ్గర నుండి స్వాధీనం చేశారు. మంగళవారం 14 ఫోన్లను బాధితులకు ఏఎస్ఐ శేఖర్, మహిళ హెడ్‌కానిస్టేబుల్ రేవతి అందజేశారు. బాధితురాలు ముదిరెడ్డి సునీత, పాలడుగు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం...

- ప్రమాదం జరగక ముందే అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలి
- ఇప్పటికే అనేక ప్రమాదాలు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలో మండల కేంద్రం నుంచి అనేక గ్రామాలకు వెళ్లే రహదారులు అత్యంత ప్రమాదకరమైన మూలమలుపులు ఉండడంతో పాటు రోడ్ల వెంట ప్రమాదకరంగా చెరువులు, కుంటలు కూడా ఉండడంతో ప్రయాణికులు, వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. మండలంలోని కుంకుడుపాముల గ్రామ సమీపంలో రోడ్డుకు ఆనుకొని సుమారు 20 ఫీట్ల లోతుతో బొక్కోనికుంట అత్యంత ప్రమాదకరంగా ఉంది.ఇప్పటికే ఈ కుంటలో వాహనదారులు అదుపుతప్పి కుంటలకు వెళ్లి ప్రమాదానికి గురయ్యారు.ఇటీవల ఒక ట్రాక్టర్ అదుపుతప్పి ఆ కుంటలోకి చొచ్చుకొని వెళ్లి నీట మునిగిపోయిన సంఘటన చోటుచేసుకుంది. మండలంలోని నీర్నెముల గ్రామా సమీపంలో కుమ్మరి కుంట కట్ట పైనుండి రోడ్డు ఉండడంతో ప్రమాదకరంగా మారింది. ఆ కుంట సుమారు 25 ఫీట్ల లోతుపాటు నీటితో నిండి ఉండడంతో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకుంటుందోనని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల నీర్నెముల నుండి రామన్నపేట వైపు వస్తున్న ఒక కారు అదుపుతప్పి ఈ కుంటలోకి దూసుకెళ్లి ఫల్టీ కొట్టింది. ప్రాణనష్టం జరగకపోయినా స్వల్ప గాయాతో బయటపడ్డారు. ఘోరమైన ప్రమాదం జరగకముందే ప్రభుత్వ అధికారులు స్పందించి రక్షణ గోడలు(గ్రిడ్వాల్) నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

ప్రమాదం పొంచి ఉందని చెప్పితే ప్రభుత్వం కానీ, అధికారులు కానీ ఎవ్వరు గ్రహించరు.ఎలాంటి చర్యలు చేపట్టరు. ప్రమాదం జరిగి ప్రాణ నష్టమో, ఆస్తి నష్టమో జరిగితే అప్పుడు ప్రభుత్వం, అధికారులు హడావుడి చేసి ఏదో చిన్నపాటి రక్షణ చర్యలు తీసుకొని చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారిందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తూనే ఉన్నాయి.





రక్షణ గోడ(గ్రైడ్వాల్) నిర్మించాలి
నాగటి లక్ష్మణ్, నీర్నెముల

గ్రామ సమీపంలో కుమ్మరికుంటపై గల రోడ్డుకు ఇరువైపుల ఎలాంటి రక్షణ గోడ లేకపోవడం మూలంగా అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికీ అనేక వాహనాలు ప్రమాదానికి గురయ్యాయి.చాలా మంది ప్రయాణికులు గాయాల పాలయ్యారు. కుంట 25 ఫీట్ల లోతు ఉండడంతో ఎప్పుడు నీటితో నిండి ఉండడంతో ప్రమాదభరితంగా మారింది. ఈ కుంట పైనుండి ప్రయాణించే సమయంలో చాలామంది భయాందోళనకు గురవుతున్నారు. రోడ్డు కూడా వెడల్పు లేకపోవడంతో ఎదురుగా వాహనం వచ్చిన, కొత్తవాహనదారులు ప్రయాణించిన సందర్భంలో ప్రమాదల గురవుతున్నారు.ప్రసిద్ధిగాంచిన వేములకొండ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామిని దర్శించడానికి మండలంలోని వివిధ గ్రామాల నుండే కాకుండా ఉమ్మడి నల్గొండ జిల్లా లోని అనేక గ్రామాల ప్రజలు ఈ రోడ్డులోనే ఉంటారు. అధికారులు వెంటనే స్పందించి, గ్రైడ్వాల్ నిర్మించి ప్రమాదాలను అరికట్టాలని కోరుతున్నాం.